



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## పత్తి కొనుగోలు చేయాలని రైతుల ధర్నా


కాటన్ మిల్లు ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

**ఆమనగల్లు నవంబరు 21 ప్రభాతవార్త** ఆమనగల్లు మండల శివారులోని కిసాన్ కాటన్ మిల్లు ఎదుట గురువారం పలువురు రైతులు ఆందోళన చేప ట్టారు. మిల్లులో నిర్వహిస్తున్న సిసిఐ కొనుగోలు కేంద్రం కి పత్తి విక్రయించడానికి వస్తే నిర్వాకులు అర్థరహిత సాకులు చూపి కొనుగోలు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనల పేరుతో పత్తి కొనుగోలు చేయకుండా వారు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మిల్లు యాజమాన్యం సిసిఐ కుమ్మక్కై మాకు అన్యాయం చేస్తున్నారని రైతులు ఆరోపించారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ



**ధారూరు, నవంబరు 21, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని రైస్ మిల్ గోదాంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 56 మంది లబ్ధిదారులకు, 56 లక్షల 9 వేల 296 రూ. విలు వగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. పేదలకు సంక్షేమ పథకాలు అందిం చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సాజితా బేగం, మండల అభివృద్ధి అధికారి నరసింహులు, మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లాఖాన్, డిప్యూటీ తహసిల్దార్ విజయేంద్ర, ఆర్ ఐ స్వప్న ,నవీన, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


మహిళలు సంఘంలో చేరాలని సూచిస్తున్న డిఆర్‌డిఏ ఎపిఎం శోభ రాణీ

## సంఘంలో చేరండి.. ప్రభుత్వ పథకాలు పొందండి

### డిఆర్‌డిఎ ఎపిఎం శోభ రాణి సూచన

**చేవెళ్ల, నవంబరు 21, ప్రభాతవార్త** మహిళా సంఘంలో చేరండి.. ప్రభుత్వ పథకాలను పొందాలని డిఆర్‌డిఎ ఎపిఎం శోభ రాణి సూచించారు. ఇందిర మహిళా శక్తి వారోత్సవాల్లో భాగంగా గురువారం చేవెళ్ల మండలంలోని అన్ని గ్రామాలల్లో మహిళా సంఘంలోలేని వారికి బొట్లు పెట్టి మహిళ సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఎ ఎపిఎం శోభారాణీ మాట్లాడుతూ మహిళా సంఘంలో ఉంటే వడ్డిలేని రుణాలతో పాటు బీమా సౌకర్యం కూడ లభిస్తుందన్నారు. గ్రామంలోని ప్రతి మహిళ కూడ సంఘంలో ఉండాలని, సంఘంలో సభ్యత్వం తీసుకుని ప్రభుత్వ పథకాలతో ఆర్థికంగా ఎదుగాలన్నారు. ప్రతి గ్రామంలోని సభ్యులు నూతనంగా సంఘంలోకి వస్తున్న సభ్యులకు స్వాగతం పలుకాలన్నారు. డిఆర్‌డిఎ అధికారులు మాణిక్యం, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్ చెరువులో మొసలి కలకలం


పెద్దచెరువులోని గుండుపై పడుకున్న బారీమొసలి

**దౌల్తాబాద్,నవంబరు 21 ప్రభాతవార్త;** కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలకేంద్రంలో ఉన్న పెద్దచెరువులో మొసలి కలకలం రేపింది. దౌల్తాబాద్ సమీపంలో ఉన్న చెరువు దగ్గరకు గ్రామంలో ఉన్నటువంటి కొందరు వ్యక్తులు వెళ్ళగా వారికి మొసలి కనిపించింది.దీంతో వారు భయంతో గ్రామస్తులకు సమాచారం అదించారు.చెరువులో మొసలి ఉందని తెలియగానే చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురి అయ్యారు.గ్రామానికి సమీపంలోనే చెరువు ఉండటంతో దౌల్తాబాద్ మండలకేంద్రంనుంచి ఇతర గ్రామాలకు వెళ్లె ప్రజలు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలుగాని,జంతువులు గాని చెరువు దగ్గరినుండి వెళ్ళవలసి వస్తుంది కాబట్టి మొసలి ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు ఎలాంటి ప్రాణహాని జరగక ముందే స్పందించి మొసలిని బంధించి తీసుకెల్లాలని ప్రజలు కోరుతున్నారు.గురువారంరోజు అటవిశాఖ అధికారులు దౌల్తాబాద్ పెద్దచెరువు దగ్గరకు వచ్చి చెరువులోకి ప్రజలెవ్వరుకూడ దిగవద్దని హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.

## ఎమ్మెల్సీ కారుకు ప్రమాదం

### ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సురక్షితం



ఘటనా స్థలం వద్ద ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి

**షాద్‌నగర్, నవంబరు 21 (ప్రభాతవార్త) :** మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయని ప్రత్యక్ష సాక్షులు, స్థానికులు తెలిపారు. హైదరాబాద్ వైపు వెళ్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి ఫార్చునర్ కారుకు స్కూటీపై వెళ్తున్న వ్యక్తి అడ్డు తగలడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. షాద్‌నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ ముందు గల యూటర్న్ వద్ద అడ్డంగా వచ్చిన స్కూటీ నడుపుతున్న వ్యక్తి అజాగ్రత్తగా కారు ముందుకు వచ్చినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో స్కూటీపై ప్రయాణిస్తున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సురక్షితంగా ఉన్నారు. వెంటనే తేరుకున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తన అనుచరుల ద్వారా తన వెనక వస్తున్న వాహనంలో తరలించారు. ఈ ప్రమాదంలో ఫార్చునర్, స్కూటీలు దెబ్బతిన్నాయి. అకస్మాత్తుగా జరిగిన ఈ సంఘటనతో ఎమ్మెల్సీ వెంట ఉన్న అంగరక్షకులు ఆందోళన చెందారు. ప్రస్తుతం గాయపడ్డ వ్యక్తిని ప్రైవేటు ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించినట్లు తెలిపారు.

## కులగణనతో బీసీలకు సంక్షేమ ఫలాలు


పావని జంగయ్యయాదవ్‌లను అడిగి వివరాలు సేకరిస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, నవంబరు 21, ప్రభాతవార్త:** సమగ్ర కులగణన పూర్తి కాగానే వెనుకబడిన కులాలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లోని తన నివాసంలో గురువారం కులగణన ఎనుమ్యరేటర్లకు కుటుంబ వివరాలను తెలియజేశారు. ఎనుమ్యరేటర్లు అడిగిన ప్రశ్నలకు చైర్‌పర్సన్ దంపతులు తమ కుటుంబానికి సంబంధించిన అన్ని వివరాలను తెలిపారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారి తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం కులగణన కార్యక్రమాన్ని చేపటి ్టం దన్నారు.


ధారూర్ స్టేషన్‌లో అధ్వానంగా మారిన పల్లె ప్రకృతి వనం


ధారుర్ స్టేషన్ గ్రామంలో పల్లె ప్రకృతి వనంలో సంచరిస్తున్న పశువులు

# పల్లె ప్రకృతి వనాలను పట్టించుకోరా..!

### అధికారుల పర్యవేక్షణ కరువు

### అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా వనం

**ధారూరు, నవంబరు 21, ప్రభాతవార్త :** పల్లెల్లో పచ్చదనం నింపి చెట్లను పెంచి వాటి పచ్చదనం నుంచి వచ్చే స్వచ్ఛమైన గాలితో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం 2021లో ప్రతి గ్రామ పంచాయతీలో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది.ప్రతి గ్రామంలోని పల్లె ప్రకృతి వనం అక్కడ ఉన్న ప్రభుత్వ, అటవీ భూముల వెసులుబాటును బట్టి ఎకరం నుంచి 3 ఎకరాల భూమిని సేకరించి చెట్లను పెంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందుకోసం ఎన్ఆర్ఈజీఎస్, గ్రామ పంచాయతీ, హరితహారం పేరుతో నిధులు మంజూరు చేసి ప్రతి పల్లె ప్రకృతి వనాల్లో నీడనిచ్చే చెట్లతో పాటు పండ్ల మొక్కలు, ప్రకృతి అందాల నిచ్చే మొక్కలను తెచ్చి నాటారు. ఇక్కడ వరకు ప్రభుత్వ లక్ష్యం బాగానే ఉన్నా..దాన్ని ఆచరణలో అధికారుల చిత్తశుద్ధితో లేకపోవడంతో అనుకున్న లక్ష్యం నెరవేరునట్లు కనిపిస్తుంది. పంచాయతీ కార్యదర్శుల అలసత్వంతో నిర్వహణను గాలికొదిలేయడంతో నాలుగు సంవత్సరాల పాటు ఏపుగా పెరిగిన పల్లె ప్రకృతి వనాలు నేడు ఎండిపోయి చెట్లు నేలకొరిగాయి. ధారూర్ మండలంలో 34 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అందులో ధారూర్ స్టేషన్‌తో పాటు పలు గ్రామాల పల్లె ప్రకృతి వనల నిర్వహణ సరిగ్గా లేదని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాలు మారడమేనా లేదా అధికారుల నిర్లక్ష్యమో, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమో, తెలియదు కాని మండలంలోని పలు పంచాయతీల్లో పల్లె ప్రకృతి వనాలు నేడు నిరాదరణకు గురై వెల వెల పోతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు మండలంలోని పల్లె ప్రకృతి వనాల దుస్థితిపై దృష్టి సారించి మండల, గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసి పల్లె ప్రకృతి వనాలకు గత వైభవాన్ని తేవాలని పలువురు గ్రామ స్తులు కోరుతున్నారు.

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు : ఎంపీడీఓ నర్సింలు**

మండలంలోని పల్లెప్రకృతి వనాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు. పల్లె ప్రకృతి వనంలను ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొస్తాం. వనంలను పరిశీలించి నిర్వహణ సరిగ్గా లేకుంటే పంచాయతీ కార్యదర్శిలపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం.

# రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు

### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్


ఔకార్యక్రమంలో మాట్లాడుతున్న శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**ధారూరు, నవంబరు 21, ప్రభాతవార్త :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మధ్య దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని ప్రభుత్వం ప్రకటించినమద్దతు ధరను పొందాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ లో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, నాగసముందర్ లో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన రైస్ మిల్ గోదాంను శాసనసభాపతి ప్రారంభించారు. ఆయన ు స్థానిక నాయకులు ఎడ్ల బండిలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి ధాన్యం పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని రైతులకు సూచించారు. వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని, అందుకే ఇచ్చిన హామీలు నెరవేరడంలో కొంత సమయం పడుతుందని, దిగులు చెందవలసిన అవసరం లేదని కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం 7 వేల కోట్ల వడ్డీ కడుతుందన్నారు. త్వరలో రైతుల అకౌంట్లో రైతు భరోసా డబ్బులు పడతాయని దిగులు చెందాల్సిన అవసరం లేదన్నారు. వచ్చేనెల 9 తేదీ లోపు గత సర్పంచుల బిల్లులని తీరుస్తామన్నారు. వచ్చే సంవత్సరంలో 6 పథకాలు అమలవుతాయి అన్నారు. అనంతగిరి టూరిజం అభివృద్ధి కోసం 300 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కోట్పల్లి ప్రాజెక్ట్, సర్పంచ్ పల్లి, నందిగామ తదితర ప్రాజెక్టులో పర్యటకులు ఎక్కువ రావడంతో అక్కడ టూరిజం గా ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించే దిశగా పనులు చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి రైస్ మిల్ కు వెయిట్ బ్రిడ్జ్, లేబర్ రూమ్స్, టాయిలెట్స్, షెటర్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, డిసిసి డైరెక్టర్ కిషన్‌నాయక్, వైస్ చైర్మన్ అశోక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజు నాయక్, మాజీ జెడ్పిటిసి రాములు, హరిదాసు పల్లి ఏసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, సీఈవో నరసింహులు, నాయకులు హ ుమంత్ రెడ్డి, యు ుస్, పిఏసీఎస్ డైరెక్టర్లు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఏడాదే పంచాయతీ ఎన్నికలకు సర్కార్ కసరత్తు

### ఆశావాహులకు త్వరలోనే తీపికబురు



చేవెళ్ల గ్రామ పంచాయతీ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, నవంబరు 21 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం చకచక ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. నూతన సంవత్సరం 2025 జనవరి, ఫిబ్రవరి మాసాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ వెలువడే అవకాశముందని ప్రభుత్వ వర్గాల ద్వారా ప్రచారం కొనసాగుతుంది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాటు కోసం కొత్తగా ఇటీవలనే ఓటర్ల నమోదుతో పాటు మండలాలు, గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల లిస్టుల తయారీతో పాటు ఎస్సి, ఎస్టీ, బీసీ, ఓసీ వార్డులుగా ఎంపికలు కూడా పూర్తి చేయడానికి సంబంధిత అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు, రెవెన్యూ మండలాల వివిధ శాఖల అధికారులు ముందుగానే జాబితాలను తయారు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో పాటు ఇక కొత్త సంవత్సరంలో ఎన్నికల హడావిడి మొదలవనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడెప్పుడు వస్తాయని ఎదురుచూస్తున్నా ఆశావాహులకు త్వరలో తీపికబురు రానుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభల్లో ఎన్నికలు సిద్ధం కావాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిస్తున్నారు.అయితే జనవరిలో లేదా ఫిబ్రవరిలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నోటీఫికేషన్లు వెలువడే ఆవకాశాలున్నాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రామ పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగిసి సంవత్సరం దగ్గర పడుతున్నా ఇప్పటి వరకు గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడివక్కడ కుంటుపడుతున్నాయనే ఆరోపణలు, విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇక గ్రామ పంచాయతీలకు గత కొన్ని మాసా లుగా ఆయా శాఖ అధికారులను ఇంచార్జీలుగా ఏర్పాటుచేసినప్పటికి అధికారులు సకాలంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్నారని విమర్శలు వెలువడుతున్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికలు నూతన సంవత్సర ఆరంభంలో నిర్వహిస్తే వెనువెంటనే స్థానిక ఎంపిటిసి, ఎంపిపి, జడ్పిటిసి ఎన్నికలు సైతం పూర్తి చేస్తారని సమాచారం. పట్టణ, మున్సి పాలిటీల పదవీ కాలం సమీపి స్తుండడంతో గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల ఎన్నికలను నిర్వహించి ప్రజలకు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు అందేవిధంగా రేవంత్ రెడ్డి సర్కార్ కసరత్తు చేపట్టింది. అయితే అందులో భాగంనే రిజర్వేషన్లను ప్రకటించడానికి కులగణన కూడా ఈ నెలాఖరులో పూర్తి చేయడానికి చర్యలు చేపట్టారు.

## రిజర్వేషన్ల ప్రక్రియ ప్రకారం స్థానిక ఎన్నికలు

### బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, నవంబరు 21 ప్రభాతవార్త :** బీసీ కులాల వారీగా సమగ్రంగా నివేదికను సేకరించి, అందరి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదికను అందిస్తామని బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ వెల్లడించారు. గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన బహిరంగ విచారణకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా చేపట్టిన 14 కుల సంఘాలు, 72 మంది హాజరై తమ అభిప్రాయాలను కమిషన్‌కు తెలియజేశారు. బహిరంగ విచారణకు రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాల కలెక్టర్ హాజరు కాకపోవడంతో వారి తీరుపై బీసీ కమీషన్ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కమీషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర స్థానిక ఎన్నికలలో బీసీ కులాలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక వెనుకబడిన తరగతుల స్థితిగతులపై విచారణ చేపట్టిందని, దీంతో ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు బీసీ కులాలు సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని కోరారు. సమగ్ర కుటుంబ సర్వే రెండు మూడు రోజులలో పూర్తవుతుందని తెలిపారు. అనంతరం కులాల వారీగా సమాచారం సేకరించి డాటాను కంప్యూటరైజర్ చేసి తరువాత కులాల వారీగా రిజర్వేషన్ ప్రక్రియ మొదలవుతుంది. ప్రభుత్వం జనవరిలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. ఆ ఎన్నికలో బీసీ రిజర్వేషన్లు అమలు చేసి అన్ని కులాలకు రాజకీయ ఫలాలు అందుతాయన్నారు. ఎబీసీడి గ్రూపులో ఎవరు వస్తారో అనే విషయం తెలవాలంటే ప్రజలు కూడా సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొని సహకరించాలన్నారు. ఇప్పటి వరకు 65 నుండి 70శాతం సర్వే పూర్తయిందని, రంగారెడ్డి జిల్లాలో 79.6శాతం, మేడ్చల్, మల్కాజిగిరి 65.3శాతం, వికారాబాద్ 74.5శాతం సర్వే పూర్తి చేయడం పట్ల ఆయన అభినందించారు. అదేవిధంగా రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి, వికారాబాద్ జిల్లాలో సైతం సర్వే బాగా నిర్వహిస్తుండడం పట్ల జిల్లాల యంత్రాగాలను అభినందించారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు రాపోల్ జయప్రకాష్, తిరుమల సురేందర్, బాలలక్ష్మి, అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్, బీసీ శాఖ అధికారులు పాల్గొన్నారు.


గ్రామ పంచాయతీ సెక్రెటరీకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## వికలాంగుల పెన్షన్‌ను ఆరువేలకు పెంచాలి

### ఎన్‌పిఆర్‌డి జిల్లా అధ్యక్షుడు భుజంగరెడ్డి

**షాద్‌నగర్, నవంబరు 21 ప్రభాతవార్త :** వికలాంగుల పెన్షన్‌ను ఆరువేల రూపాయలకు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగరెడ్డి డిమాండ్ చేశారు. నవంబర్ 20 నుండి డిసెంబర్ 9 వరకు రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా ఉద్యమం చేయనున్నట్లు తెలిపారు. ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో డిసెంబర్ 9న ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఫరూఖ్‌నగర్ మండలంలోని చించోడ్ గ్రామ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగులకు ఆరువేల రూపాయలు, వృద్ధులు, వితంతువులకు నాలుగు వేల రూపాయలు పెంచుతామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పెన్షన్ పెంపు కోసం 44 లక్షల మంది ఆసరా లబ్ధిదారులు, కొత్త పెన్షన్స్ కోసం 24.85 లక్షల మంది ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగిస్తూ గత ప్రభుత్వం జీవో 34 ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాక్ పోస్టులను గుర్తించి, వాటి భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సదరం సర్టిఫికెట్ రిజెక్టు అయిన వారికి సర్టిఫికెట్లను పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేగూరి శేఖర్ గౌడ్, మహ్మద్ గౌస్, శ్రీను, రహీమ్, తదితరులు పాల్గొన్నారు.

## సమాజమే కుటుంబంగా భావించి విధులు నిర్వర్తించాలి : ఐజి సత్యనారాయణ



ఐజీ సత్యనారాయణకు జ్ఞాపికను అందజేస్తున్న డిటిసి ప్రిన్సిపాల్ పివి.మురళీధర్, ఇతర అధికారులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** సమాజం మొత్తం మన కుటుంబంగా భావించి విధులు నిర్వర్తించాలని మల్టీ జోన్-2 ఐజీ వి.సత్యనారాయణ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో 2024 సంవత్సరం బ్యాచ్ లోని 271 ఏఆర్ ఎస్సిటీపీసీఎస్ దీక్షాంత్ (పాసింగ్ అవుట్ )పరేడ్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐజీ వి.సత్యనారాయణ ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ పాసింగ్ అవుట్ పరేడ్‌లో రామగుండం నుండి 119 మంది, సిద్ధిపేట్ నుండి 60, కొమరం భీమ్- ఆసిఫాబాద్ ుండి 58 మంది, మహబూబాబాద్ నుండి 34 మంది మొత్తం 271 మంది ఇట్టి పాసింగ్ ఔట్ పరేడ్ లో పాల్గొనడం జరిగింది. డిటిసి ప్రిన్సిపాల్ పివి మురళీధర్ ఐజీ కి స్వాగతం పలకారు. డిటిసి ప్రిన్సిపాల్ పివి మురళీధర్ ట్రెనింగ్ వివరాలతో పూర్తి నివేదికను చదివి వినిపించారు. అనంతరం పరేడ్ కమాండర్ సురేశ్ ఐజీపీ ఆదేశాలమేరకు పాసింగ్ ఔట్ పరేడ్ "మార్చ్ పాస్ట్" నిర్వహించారు. డిటిసి ప్రిన్సిపాల్ పివి మురళీధర్ దీక్షాంత్ పరేడ్ లో పాల్గొన్న పోలీస్ సిబ్బందికి రాజ్యాంగ బద్దంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, ప్రజలకు సేవ చేస్తాం అని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వివిధ రంగాలలో విజేతలుగా నిలిచిన ట్రైనీ కానిస్టేబుల్‌లకు ముఖ్య అతిధి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఐజీ వి.సత్యనారాయణ మాట్లాడుతూ, తెలంగాణ ఊటీగా పేరు పొందిన వికారాబాద్ శిక్షణ కేంద్రంలో విజయవంతంగా ప్రాథమిక శిక్షణ ముగించుకొన్న 271 మంది కానిస్టేబుల్ లకు హర్థిక శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ డిపార్ట్మెంట్ లోకి స్వాగతం. శిక్షణలో పాల్గొన్న 271 మంది అభ్యర్థులలో అందరూ కూడ అన్నీ పరీక్షలలో ఉత్తీర్ణులు అవ్వడం అభినంధనీయమన్నారు. ఎంతో కష్టపడి జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, డిటిసి ప్రిన్సిపాల్ పివి మురళీధర్, వైస్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, ఇండోర్, ఔట్ డోర్ ఫ్యాకల్టీ సభ్యులు విజయవంతగా ట్రైనింగ్ నిర్వహించడం సంతోషకరమన్నారు. విధులను చాలా చక్కగా, రాజ్యాంగ బద్దంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, ప్రజలకు సేవ చేయాలని సూచించారు. ప్రజల శాంతిభద్రతల కొరకు ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాల ద్వారా నియమించబడి, అన్నీ అంశాలలో పూర్తిగా శిక్షణ పొంది శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరగకుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థనే పోలీసు డిపార్ట్మెంట్ అని అన్నారు. ప్రస్తుతం ప్రజలకు పోలీస్ పరోక్షంగాను ప్రత్యక్షంగాను సహాయం చేస్తుందని, పోలీస్ లేని సమాజాన్ని ఊహించలేమని పేర్కొన్నారు. సమాజంలో నేరస్థులను, క్రిమినల్స్, రౌడీస్, సస్పెక్ట్స్ లను అదుపులో పెట్టడానికి పోలీస్ డిపార్ట్మెంట్ చాలా అవసరమని అన్నారు. ఎన్నో రకాలైన ఛాలెంజ్ లను తట్టుకొనే విధంగా, సున్నితంగా, కఠినంగా, క్రమశిక్షణతో ఉండే విధంగా ఈ తొమ్మిది నెలల ట్రైనింగ్ లో నేర్పడం జరిగిందని, విధులు నిర్వహించే టప్పుడు సహనం, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, ధైర్యంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులను, ఆత్మగౌరవం భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకో వాలన్నారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో భాధ్యతలు నిర్వహించాల్సి వుంటుందని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఫిట్నెస్ చాల ముఖ్యమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటిసి ప్రిన్సిపాల్ పివి మురళీధర్, జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిటిసి డీఎస్పీ విజయ్‌కుమార్, వికారాబాద్ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి, ఏఓ జోతిర్మని, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్రసర్వేకు ప్రజలు సహకరించాలి

**ఘట్‌కేసర్, నవంబర్ 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లో గురువారం సమగ్ర కులగణన సర్వే నిర్వహించారు. సాయిప్రగతినగర్‌కాలనీలో ఎన్యుమరేటర్ రాజశేఖర్ ఇంటింటికి వెళ్లి వివరాలను సేకరించారు. ప్రభుత్వం అందించిన సర్వేఫారాలలో కుటుంబాల వివరాలను నమోదు చేశారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డిలు సర్వేను పరిశీలించారు. కాలనీవాసులకు ప్రభుత్వం చేపట్టిన సర్వేపై వారు వివరించి సర్వే ద్వారా కలిగే ఉపయోగాలను తెలియజేశారు.

## అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు

**యాకుత్‌పుర,నవంబరు 21 ప్రభాతవార్త :** పాతబస్తీ శివగంగానగర్‌లోని శ్రీ లక్ష్మణేశ్వర స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.గురువారం దేవాలయంలో శ్రీ శివ పార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది.దేవాలయం కమిటి చైర్మన్ మారెడ్డి దామోదర్ రెడ్డి,సీనియర్‌పాత్రికేయులు వి.యాదగిరి, కాంగ్రెస్ నాయకులు బోయ నగేష్,రాజు యాదవ్, కె.వెంకటేష్,మజ్లిస్ నాయకులు పులికంటి నరేష్,పద్మశాలి మేళా అధ్యక్షులురచ్చ నాగరాజు,విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ సోమనాథరావు,ఆర్యవైశ్య సంఘం నాయకులు విశ్వేశ్వరయ్య గుప్తా,సీనియర్ జర్నలిస్ట్ ఈశ్వర్‌రెడ్డి, ఆలయ కమిటి ట్రస్టీలు పోతుగంటి రమేష్ సత్యానారాయణ,వి.రాజ్యలక్ష్మీలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మారెడ్డి రాకేష్ రెడ్డి,అగర్వాల్ దంపతులు శ్రీ శివ పార్వతుల కళ్యాణాన్ని నిర్వహించారు.సాయంత్రం స్వామి వారి శోభా యాత్ర పురవీధులలో అత్యంత వైభవంగా కొనసాగింది.

## అంబర్‌పేటలో బిలాల్ టైగర్స్ క్రికెట్ టోర్నమెంట్

**హైదరాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త:** అంబర్‌పేట డివిజన్ వాటర్ వర్క్స్ గ్రౌండ్ లో నిర్వహించిన బిలాల్ టైగర్స్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ విజేతలకు ట్రోఫీ అందజేశారు. కార్పొరేటర్ రన్నర్ రప్‌కి ఫైనల్ మ్యాచ్ విజేతకి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ క్రీడలు మానసికంగా,శారీరకంగా దృఢంగా,ఉండేందుకు తోడ్పడతాయని తెలియజేశారు.క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న బిలాల్ టైగర్స్ నిర్వాహకులు సమీర్,ముక్రం,నవాజ్,సమీర్ పాషా,గౌస్ లని అభినందించారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, ఆమనూరి సతీష్,అంబర్ పేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్,అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్,మైనార్టీ నాయకులు షానూర్,జమీల్, అజార్,సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

### ఓ.యూలో కాంగ్రెస్ కృతజ్ఞత సభ : మానవతారాయ్

**తార్నాక, నవంబర్ 21 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి ఏడాది పూర్తి కాకముందే 60వేల ఉద్యోగాలను భర్తీ చేసిన నిరుద్యోగ యువతలో నమ్మకం కల్గించిందని కాంగ్రెస్ నాయకులు మానవతా రాయ్ పేర్కొన్నారు. అందుకు కృతజ్ఞతగా డిసెంబర్ 18న ఓ.యూలో భహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు మానవతారాయ్ పేర్కొన్నారు. అందుకు సంభందించిన వాల్ పోస్టర్‌ను గురువారం ఆయన ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మణికొండలో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు : సీతారాం ధూళిపాళ్ల

**- సమస్యలను కమిషనర్‌కు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు**

**నార్సింగి, నవంబర్ 21 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ్ల పేర్కొన్నారు. గురువారం మణికొండ మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్ నాయకులు పర్యటించి పలు సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ్ల మాట్లాడుతూ డివైడర్‌పై, రోడ్లకు ఇరు వైపులా హరితహారంలో పెట్టిన మొక్కలకు సరిగ్గా నీరు పోయడం లేదని, ఈ నీరు పోసేందుకే ప్రత్యేక ఫండ్ ఉన్నా ఎందుకు నీరు పోయడం లేదని ప్రశ్నించారు. మొక్కలు నాటడంతోనే సరిపోదని, వాటిని పెంచడంపై మరింత శ్రద్ధ పెట్టాలని అభిప్రాయపడ్డారు. అలాగే డివైడర్‌లపై ఏర్పాటు చేసిన ఫీజు బాక్సులన్నీ మూతల్లేకుండా ప్రమాదభరితంగా మారాయన్నారు. వీటి వలన చిన్న పిల్లలు, పశువుల ప్రాణాలకు ముప్పు ఉందని, వెంటనే వీటికి మూతలు ఏర్పాటు చేయించాలని డిమాండ్ చేశారు. పర్యావరణ పరిరక్షణలో మణికొండ మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. అనంతరం మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ప్రతినిధుల బృందం గమనించిన సమస్యలను కమీషనర్ ప్రదీప్ కుమార్‌కు వివరించి, వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు.

### అయ్యప్ప సేవలో కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత

**కొంపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త** 127 రంగారెడ్డి నగర్ డివిజన్ ఏపిహెచ్‌బి కాలనీలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ హరిహరసుతుడు అయ్యప్పను కొలవడం ద్వారా ఆపదలు తొలగి మానసిక ప్రశాంత, అష్టైశ్వర్యాలు చేకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, దేవాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు ఆంజనేయులు, కృష్ణంరాజు, మువ్వా శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు ఎర్వ సాయి కిరణ్, సంక్షేమ సంఘం సభ్యులు రామచంద్రరావు, ధనుంజయ్ రావు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యూస్ చానల్ రీడర్‌కు వేధింపులు..

**-జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు..**

**పంజగుట్ట, నవంబర్ 21 (ప్రభాతవార్త):** తనను మానశికంగా వేధించడమే కాకుండా తన ప్రైవసీకి భంగం కలిగిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఓ యువకుడిపై న్యూస్‌ఛానల్ రీడర్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..జూబ్లీహిల్స్ ప్రాంతంలో గల ఓ ఛానల్ ఆఫీసులో ఓ యువతి న్యూస్‌రీడర్‌గా పనిచేసునతంది. గత ఐదేళ్ళ క్రితం హరీష్ అనే యువకుడు పరిచయం అయ్యాడు. గతేడాది హరీష్‌కు మరో యువతితో వివాహం జరగడంతో వీరిమధ్య మాటలు బంద్ ఐపోయాయి.అయితే ఈమధ్య హరీష్ తరచుగా తనను అనేకచోట్ల కలుసుకోవడానికి ప్రయత్నించడమే కాక, మద్యం మత్తులో తనను దుర్భాషలాడుతున్నాడని, తన ఆఫీసుకు వచ్చి తోటి సిబ్బంది ఎదుట అసభ్యకరంగా మాట్లాడుతున్నాడని ఆమె పోలీసులకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు.రెండురోజుల క్రితం తన కార్యాలయానికి వచ్చిన హరీష్ మాట్లాడాలి కిందకు రావాలని చెప్పి లిఫ్ట్‌లో బలవంతంగా తోసి ఆమెపై చేయి చేసుకోవడమే కాకుండా కింద కారు రెడీగా ఉంచండి అంటూ తన స్నేహితులకు ఫోన్‌లో చెప్పడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.తాను తప్పించుకుని ఆఫీసులోకి వెళ్లడం జరిగిందన్నారు. అక్కడ నుండి తనను ఫోన్‌లో వేధింపులకు గురి చేస్తూ నానా ఇబ్బందులు పెడుతున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బాక్స్ డ్రైన్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే




**అత్తాపూర్ నవంబరు21,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని దుర్గానగర్ క్రాస్ రోడ్డు నుండి దుర్గా కన్వెన్షన్ మీదుగా శి1 రోడ్డు వరకు నిర్మాణం పూర్తి చేసుకున్న బాక్స్ డ్రైన్ పనులను అధికారులతో కలసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సందర్శించారు.ఈ సందర్భంగా బాక్స్ డ్రైన్ ప్రక్కన మట్టి ఫిల్లింగ్ చేసి వాహనందారులకు ఇబ్బందులకు లేకుండా చూడాలని అధికారులకు సూచనలు చేశారు.వారి వెంబడి డీసీ రవి కిరణ్, ధ్రీ, త్రి, స్థానిక నాయకులు ఉన్నారు...

## సర్వే నెంబర్ 186లో హద్దులను ఏర్పాటు చేయండి : బిజెపి శ్రేణులు


బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్‌కి వినతిపత్రం అందిస్తున్న బిజెపి శ్రేణులు

**నిజాంపేట్, నవంబర్ 21, ప్రభాతవార్త** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన భారతీయ జనతా పార్టీ నాయకులు బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్ ని గురువారం కలిసి గ్రేవీ యార్డ్ స్థలానికి హద్దులను ఏర్పాటు చేయాలనీ వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ ఉన్న ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం లేదా అధికారుల వైఫల్యం కారణాలు ఏదేమైనా గతంలో బాచుపల్లి మండలంలోని నిజాంపేట, ప్రగతి నగర్, బాచుపల్లి గ్రామాలకు గ్రేవీ యార్డ్ గురించి సర్వే నెంబర్ 186లో నిజాంపేటకు, బాచుపల్లికి మూడున్నర ఎకరాల చొప్పున అలాగే ప్రగతి నగర్ కి 3 ఎకరాలు మొత్తం 10 ఎకరాల స్థలాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. కానీ తదనంతర కాలంలో మూడు గ్రామాలు కలిసి మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పడినప్పటికీ ఇప్పటి వరకు ప్రకటించినటువంటి గ్రేవి యార్డ్ సర్వే నెంబర్ 186 లో ఎక్కడ ఉందో ఎవరికీ తెలియదన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో దాదాపు 70 పైగా ఉన్న హిందూ జనాభాకు సరిపడే గ్రేవి యార్డ్ లేదు కానీ అదే ఇతర మతస్తులకు సంబంధించి గ్రేవీ యాడ్ స్థలంతో పాటుగా ఇదే సర్వే నెంబర్లులో మరో 2 ఎకరాలను ప్రార్థన మందిరం కోసం ప్రకటించడం జరిగిందన్నారు. మేము ఇతర మతస్తుల మనోభావాలను గౌరవిస్తూ వారికి కేటాయించినటువంటి దాన్ని సమర్థిస్తూనే మెజార్టీ ప్రజలు ఉన్న హిందువులకు ప్రపోజ్ చేసిన గ్రేవీ యార్డ్ స్థలానికి హద్దులను ఏర్పాటు చేయాలనీ, ఆ స్థలం కబ్జాలకు గురికాకుండా కంచెను నిర్మించాలని కొరారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ్, ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగ రాజు, సనాతన ధర్మ ప్రతినిధులు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజంలో అత్యున్నతమైనది మత్స్యకారు వృత్తి : ఈటల రాజేందర్

**హైదరాబాద్, నవంబరు 21 ప్రభాతవార్త** మనిషి ఉన్నంతవరకు ప్రపంచంలో ఉండే వృత్తి మత్స్యకారు వృత్తి అని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం ప్రపంచ మత్స్య దినోత్సవం వేడుకలు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాట్లాడుతూ..'ముదిరాజ్, బంటు, ముత్తరాసి, గంగపుత్ర, బెస్త, గోండు ఇలా కులాల పేరు ఏదైనా ఉండొచ్చు కానీ నీళ్లని, చేపలు పట్టే వృత్తిని నమ్ముకుని బతికేవారు వీరంతా. కొన్ని వృత్తులు కనుమరుగవుతున్నాయి, . మానవాళికి, మానవ మనుగడుగు మనిషికి ఆహారాన్ని అందించేది నీరు, ఆ నీటిలో ఉండేదే మత్స్య సంపద. మనిషికి ఆరోగ్యాన్ని, ఎదుగుదలను, తెలివితేటలను ఇచ్చేది మత్స్య సంపద. కోటానుకోట్ల ప్రజలకు మంచి ఆహారాన్ని అందించే వారు మత్స్యకారులు. మత్స్యకారులుగా మన సమస్యలు, ఇంత జనాభా ఉన్నప్పటికీ రాజకీయపరంగా మమ్మల్ని ఏ పార్టీ కూడా ప్రోత్సహించడం లేదు, ఓట్లప్పుడు వాడుకోవడం తప్ప మనకు సపోర్ట్ చేయట్లేదు అనేది అక్షర సత్యం అన్నారు. ఇప్పుడు ఉన్న వారంతా కూడా స్వతహాగా ఎదిగిన వారే తప్ప ఎవరు గుర్తించినవారు కాదు. రాజకీయాల్లో ఎప్పుడూ నీ సొంత ఆలోచన ఉండాలి. మత్స్యకారులు చాలా మంది ఉన్నారు, మత్స్య సంపద కొన్ని లక్షల కోట్లు ఉందని కేంద్ర ప్రభుత్వం మోడీ నాయకత్వంలో మత్స్య శాఖను ఏర్పాటు చేసి, వేల కోట్లు బడ్జెట్ ఆ శాఖకు కేటాయించారు. మొదటి సమావేశం అయిన తర్వాత దీని మీద సంపూర్ణ దృష్టి పెట్టి మన మత్స్యకారులకు సంపూర్ణమైన సపోర్ట్ ఇస్తానని హామీ ఇస్తున్నాను. ఢిల్లీ లో ఎన్డిఎఫ్బి బోర్డ్ కు మీలో కొంతమందిని తీసుకెళ్తాను. సభ్యత్వాలు పాత సొసైటీ తీర్మానం చేస్తేనే ఇస్తా అనే పద్ధతి కాకుండా మత్స్య సంపదనే నమ్ముకొని బతికే వారికి ఎలాంటి నిబంధనలు లేకుండా సభ్యత్వం తప్పకుండా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా అన్నారు.ఎల్ఎండి , మల్లన్న సాగర్ లో ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ పెడతా అంటే వాటిని ఆపటానికి ఎంతో స్ట్రగుల్ చేశాం.

ఇంత గొప్పగా తరలివచ్చి మత్స్యకారుల దినోత్సవం విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర ముదిరాజ్ , ముదిరాజ్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళతప్పిన గోపిచెరువు-గుర్రపుడెక్కతో కళావిహీనం


చెరువులో పేరుకుపోయిన గుర్రపుడెక్క

**శేరిలింగంపల్లి,నవంబర్ 21 ప్రభాతవార్త** జలకళను సంతరించుకుని నిత్యం కళకళలాడే చాకలిచెరువు కాలక్రమేణా కళతప్పుతోంది.. శేరిలింగంపల్లిడివిజన్‌కు మణిహారంలా..శోభాయామానంగా మెరిసే చెరువు గుర్రపుడెక్కతో నిండి జీవం కోల్పోతోంది.పాలకుల అలక్ష్యం,ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వెరసి జలసిరుల చాకలిచెరువు నిర్జీవమై వెలవెలబోతోంది. ఒకవైపు దోమలు.. మరోవైపు కుళ్లికంపుకొడుతూ చెరువు పరిసరాలు దుర్గంధపూరితమయ్యాయి. శేరిలింగంపల్లి డివిజన్‌లోని గోపిచెరువు,చాకలిచెరువు గతంలో నీటి సంపదతో ఓ వెలుగువెలిగింది.చెరువు చుట్టుపక్కల ప్రాంతాలైన ఆదర్శనగర్, నెహ్రూనగర్, సురభి కాలనీ,పాపిరెడ్డి నగర్ కాలనీ, లింగంపల్లి,రాజీవ్‌గృహకల్ప వంటి కాలనీలకు ప్రధానమైన నీటి వనరులను అందించేకల్పతరువుగా ఉండేది. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ పడగనీడలో చెరువులు కనుమరుగవుతున్న నేపథ్యంలో చాకలిచెరువు గత వైభవాన్ని కోల్పోయింది. చెరువు మొత్తం గుర్రపుడెక్కతో పూడిపోవడంతో దోమల విజృంభణ తారాస్థాయికి చేరుకుంది. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల మురికివాడల్లో డెంగ్యూ,మలేరియా, విషజ్వరాలు విస్తరించటం పరిపాటిగా మారింది. తరచూ పాపిరెడ్డినగర్ కాలనీ,రాజీవ్‌గృహకల్ప,నెహ్రూనగర్, ఆదర్శ్‌నగర్ కాలనీ వాసులు పలు సీజనల్ వ్యాధులతో ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈ విషయమై స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌కు, అధికారులకు పలుమార్లు పాపిరెడ్డినగర్‌కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మదర్ సేవాసమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి ఫిర్యాదు చేయటంతో స్వయంగా స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ రంగంలోకి దిగినా ఇంకా సమస్య మాత్రం ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్నచందంగా ఉండటంపై స్థానికంగా అసంతృప్తి వ్యక్తమవుతుంది.

**చెరువును రక్షించండి: బద్దం కొండల్‌రెడ్డి**

శేరిలింగంపల్లి డివిజన్‌పరిధిలోని గోపిచెరువు,చాకలిచెరువుల లో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించి చెరువులను పరిరక్షించాలని పాపిరెడ్డినగర్‌కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బద్దం కొండల్‌రెడ్డి డిమాండ్ చేశారు. గోపిచెరువులో ఇటీవల గుర్రపుడెక్కను కొంచెం మాత్రమే తొలగించినా మిగతాది తీయకపోవడంతో దోమలు పెరిగి అటువైపుగా వెళ్లే వాహనదారులపై గుంపులుగా దాడులు చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చెరువులలో గుర్రపుడెక్క తొలగింపు ప్రక్రియను అధికారులు,నాయకులకు ఒక కమిషన్ తెచ్చిపెట్టే సాధనంగా వాడుకుంటున్నారే తప్ప ప్రజా సమస్యపై చిత్తశుద్ధితో పనిచేయటం లేదని సంబంధిత అధికారులపై నిప్పులు చెరిగారు. గుర్రపుడెక్కను తీసే విషయంలో సమగ్రమైన విచారణ కూడా చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా చాకలి చెరువులో కూడా చాలా రోజుల నుంచి గుర్రపుడెక్క తీసే పనులు చేస్తున్నారని, కాని ఇంతవరకు కాలేదని ఆయన తెలిపారు. ఇప్పటికైనా వెస్ట్‌జోన్ కమిషనర్,శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటి కమిషనర్, అధికారులు దృష్టిసారించాలని ఆయన కోరారు.

**గుర్రపుడెక్క తొలగింపుకు రాగం చొరవ**

శేరిలింగంపల్లి డివిజన్‌లో గల చాకలిచెరువులో అత్యధిక ంగా పెరిగిన గుర్రపుడెక్కను తొలగించాలని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందుకున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ నేరుగా రంగంలోనికి దిగారు. సర్కిల్ ఎంటమాలజీ ఏఈ కిరణ్‌తో కలిసి చెరువును పరిశీలించారు. చెరువులో దట్టంగా పెరిగిన గుర్రపుడెక్కతో దోమలు విజృంభించటం,దోమల లార్వా అధికంగా పెరటం గమనించిన కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ దోమల నివారణకు ఒకవైపు చర్యలు తీసుకుంటూనే మరోవైపు గుర్రపుడెక్క తొలగింపు ప్రక్రియను ప్రారంభించారు. అప్పటికప్పుడే చెరువులో గుర్రపుడెక్కను చెరువులోనుంచి తొలగించేందుకు మిషనరీని రప్పించి అధికారుల పర్యవేక్షణలో పనులకు శ్రీకారం చుట్టారు. చాకలిచెరువులో గుర్రపుడెక్క పెరిగిపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని,చెరువుతో పాటు ప్రజలను కాపాడుకుంటామని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని, అదే విధంగా విపరీతంగా చెరువులో పెరిగిన గుర్రపు డెక్కను కూడా ప్రత్యేకంగా మిషనరీని రప్పించి తొలగింపు పనులను నిర్వహిస్తున్నామన్నారు. దోమలు ఉత్పత్తి కాకుండా ఉండేందుకు గాను లార్వా దశలోనే దోమలను నిర్మూలించేందుకు చెరువులో స్ప్రే చేయిస్తున్నామన్నారు. స్థానికులు తమ చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఏలాంటి వైరల్ ఇన్ఫెక్షన్లు రాకుండా నివారించుకోవచ్చని ఆయన సూచించారు.

## 67వ వార్షికోత్సవ వేడుకలకు సిద్ధమైన ఇరిసెట్



తార్నాకలోని ఇరిసెట్ భవనం (ఫైల్)

**తార్నాక, నవంబర్ 21 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ తార్నాకలో ఉన్న ఇండియన్ రైల్వేస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్ అండ్ టెలికమ్యూనికేషన్స్(ఇరిసెట్) ఎంతో మంది ఇంజనీర్లకు శిక్షణనిచ్చి ప్రపంచ వ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకున్న ఇరిసెట్ 67వ వార్షికోత్సవ వేడుకలను సిద్ధమైంది. ఈ నెల 24న వార్షికోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. రైల్వే సిగ్నలింగ్ అండ్ టెలికమ్యూనికేషన్ రంగాల్లో శిక్షణ ఇవ్వడంలో ప్రత్యేకత కలిగిన భారీయ రైల్వేలోని ఎనిమిది కేంద్రీకృత శిక్షణా సంస్థల్లో ఇది ఒకటి. ఇందులో ఎంతో మంది ఇంజనీర్లను తయారుచేయడంలో శిక్షణ ఇవ్వడంతో ప్రత్యేక పాత్రపోషిస్తుంది. యూపిఎస్సీ, ఆర్ఆర్‌బిల ద్వార ఎంపికైన ఇంజనీర్లకు ఇందులో శిక్షణను ఇస్తారు. దాదాపు 6 నెలల పాటు సాగే శిక్షణలో రైల్వే సిగ్నలింగ్, రైలు కార్యకలాపాలలో భద్రత, ప్రయోగశాలలో ప్రయోగాత్మకంగా పలు ప్రాథమిక అంశాలకు ప్రాధాన్యతనిస్తోంది. రైల్వేలో ప్రవేశించిన సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్స్ సూపర్ వైజర్లు ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒక సారి రిఫ్రెషర్స్ కోర్సులను అభ్యసించవలిసి ఉంటుంది. అందులో భాగంగా ఈ సంస్థ క్యాంపస్‌లో దాదాపు 500 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంలో అన్ని వసతులను కల్పిస్తుంది. ఇందులో భాగంగా అవుట్ డోర్ సిగ్నలింగ్, ట్రైన్ డిటెక్షన్, ఎలక్ట్రికల్ సిగ్నలింగ్, ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టమ్స్, బ్లాక్ సిగ్నలింగ్, టెలిఫోనీ, నెట్ వర్కింగ్ వంటి విభిన్న విభాగాల్లో 13 ప్రయోగశాలల్లో శిక్షణ ఇస్తారు.

## అక్రమ నిర్మాణాలు ఆపండి : పాలబిందెల శ్రీనివాస్


మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎండీ.షబీర్అలీకి వినతిపత్రం అందిస్తున్న పాలబిందెల శ్రీనివాస్

**నిజాంపేట్, నవంబర్ 21, ప్రభాతవార్త** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను, అక్రమంగా రోడ్డు అక్రమనలను ఆపాలని కోరుతూ గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎండీ.షబీర్అలీకి సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడ చుసిన అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. బి+2 పర్మిషన్ తీసుకొని బి+4, బి+5 బహుళ అంతస్థులు కడుతున్నారని అన్నారు. నిజాంపేట్ 90,94లో కూడా ఇలాంటి నిర్మాణాలు అనేకం జరిగాయని అప్పుడు టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ రావు వీటీపై దృష్టిలో పెట్టకుండా ఆ అధికారం మా చేతుల్లో లేదని చేతులు ఏత్తేశారని గుర్తు చేశారు. ఇప్పుడు అదే ఆదునుగా అక్కడి బిల్డర్లు రోడ్డును కూడా వదలకుండా రోడ్డును ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని అన్నారు. అలాగే ఇక్కడ నిజాంపేట్లో కబ్జాలకు ప్రధాన కారణం సర్వే నెంబర్లో స్థలం, అంటే పొజిషన్ ఒకటి వుంటాది, డాక్యుమెంట్స్ ఒకటి ఉంటాయి. ఆ రెండు కలిపి కబ్జాలు చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాల ప్రక్కన ప్రవేటు స్థలం ఉంటుంది. ఆ సర్వే నెంబర్ వేసి దర్జాగా కబ్జా చేస్తున్నారు. దీనిపై హైడ్రా దృష్టిలో వుందని అన్నారు. అలాగే ప్రగతి నగర్ సాయి కీర్తి లేఔట్ అనుకోని వున్నా రోడ్డును పూర్తిగా ఆక్రమించి అక్రమ నిర్మాణం కొనసాగిస్తున్నారు. పై వాటి పై మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేస్తే గతంలో వచ్చి కూల్చివేశారు. ఇప్పుడు ఏ కమిషనర్, అధికారులు స్థిరంగా లేకపోవడంతో కబ్జాదారులు ఇదే ఆదునుగా కబ్జాలకు పాల్పడుతున్నారు. కనుక వీటిని వెంటనే తొలిగించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రతిగటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆశీ యాదయ్య, చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### 23న విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్నాతకోత్సవం

**-అతిథిగా హాజరుకానున్న ఎల్టీఐ మైండ్‌ట్రీ అధ్యక్షులు సుధీర్ చతుర్వేది**

**నిజాంపేట్, నవంబర్ 21, ప్రభాతవార్త** విజ్ఞాన జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (వీజేఐఎం) 30వ స్నాతకోత్సవం ఈనెల 23వ తేదీన బాచుపల్లి క్యాంపస్‌లో నిర్వహించనున్నామని విజ్ఞాన జ్యోతి అధ్యక్షులు డీ.సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఎల్టీఐ మైండ్‌ట్రీ అధ్యక్షులు, ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యులు సుధీర్ చతుర్వేది హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఆయన చేతుల మీదుగా ప్రతిభావంతులైన విద్యార్థులకు పతకాలు, బహుమతులు అందజేయనున్నామని తెలిపారు. స్నాతకోత్సవంలో విజ్ఞాన జ్యోతి ఉపాధ్యక్షుడు రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కోడె దుర్గ ప్రసాద్, విజ్ఞాన జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ కే హరిశ్చంద్ర ప్రసాద్, విజ్ఞాన జ్యోతి సొసైటీ సభ్యులు, కార్పొరేట్ రంగం నుంచి అతిథులు, విద్యావేత్తలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొననున్నారు.

## భారతీయ సంస్కృతి ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళాలి

**-దేవనాథ రామానుజ జీయర్ స్వామి**


ప్రారంభిస్తున్న దేవనాథ రామానుజ జీయర్ స్వామి తదితరులు

**హైదరాబాద్,నవంబర్ 21,ప్రభాతవార్త:** భారతీయ సంస్కృతి సాంప్రదయాలను ప్రజల్లోకి తీసుకెళ్లుందుకు ప్రసారమాధ్యమాలు కృషి చేయాలని దేవనాథ రామానుజ జీయర్ స్వామిజీ అన్నారు. హిందూ ధర్మము, హిందూ ఆలయాల విశిష్టతలను తెలియజేసేందుకు శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తుడు, వ్యాపారవేత్త మణిదీప్ నూతనంగా ఏర్పాటుచేసిన నమః డిజిటల్ ఛానల్ లాంచ్ అయింది. సోమాజిగుడలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీశ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి హాజరై లోగోను, చానల్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా భారతీయ సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు తీసుకు వెళ్లేందుకు సామాజిక మాధ్యమా మరింత కృషి చేయాలని అన్నారు. కవలం భక్తి పరవశం అందించడం లక్ష్యంగా ఛానల్ ను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి మాల్యాద్రి, వెల్లాల రామ్మోహన్, కాంగ్రెస్ నాయకుడు చిన్న శ్రీశైలం యాదవ్, కాచం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ముదిరాజ్‌ల అభ్యున్నతికి అహర్నిశలు కష్టపడతా : ధర్మపురి

**నార్సింగి, నవంబర్ 21 ప్రభాతవార్త :** ముదిరాజ్ కులస్థుల అభ్యున్నతి కోసం అహర్నిషలు కష్టపడుతానని వట్టినాగులపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మొద్దు ధర్మపురి ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం గండిపేట మండలం వట్టినాగులపల్లి గ్రామంలో తెలంగాణ మహాసభ ముదిరాజ్ ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్‌ల జెండాను ఆవిష్కరించారు. అనంతరం ధర్మపురి మాట్లాడుతూ ముదిరాజ్ కులస్థులు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగంలో వెనుబడి ఉన్నారని తెలిపారు. జనాభాలో అగ్రభాగాన ఉన్నా పాలకుల నిర్లక్ష్య ధోరణి వలన అన్ని రంగాలలో ముదిరాజ్‌లు అణగదొక్కబడ్డారన్నారు. ఇప్పుడిప్పుడే ముదిరాజ్‌లు ఏకం అవుతున్నారని, ప్రతీ ముదిరాజ్ బిడ్డను ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహిస్తామని స్పష్టం చేశారు. రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో ఓట్లను దండుకునేందుకు మాత్రమే ముదిరాజ్‌లను వాడుకున్నారని, గద్దెనెక్కిన తరువాత ఆశించిన అవకాశాలు ఇవ్వకుండా పక్కన పెట్టేయడం వలన వెనుకబడిపోయామన్నారు. ఇక నుంచి ఐక్యంగా ఉండి మా జనాభా దామాషా ప్రకారం మాకు అవకాశాలు కల్పించాలని పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బాలరాజ్ ముదిరాజ్, గండయ్య ముదిరాజ్, రాజు ముదిరాజ్, మత్స్యకారుల సంఘం అధ్యక్షులు బుడాల అరుణ్ కుమార్ ముదిరాజ్, విఠల్ ముదిరాజ్, రాజు ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎర్రకుంట కట్టపై సుందరీకరణ పనులను పరిశీలించిన రాజేందర్‌రెడ్డి


హైదర్షాకోట్‌లోని ఎర్రకుంట కట్టపై సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న బండ్లగూడ కార్పోరేషన్ డిప్యూటీ చైర్మన్

**నార్సింగి, నవంబర్ 21 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ హైదర్షాకోట్ ఎర్రకుంట కట్టపై జరుగుతున్న సుందరీకరణ పనులను గురువారం డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పోరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రకుంట కట్టను మినీ ట్యాంక్‌బండ్‌గా మారుస్తున్నామని వివరించారు. పాదచారుల కోసం ప్రత్యేక వాకింగ్ ట్రాక్, విశ్రాంతి మండపం, చూడగానే మనస్సును దోచే రకరకాల పూల మొక్కలు, చిన్నారులకు ఆట వస్తువులు వంటివి ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. అతి త్వరలోనే ఈ పనులు పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. అన్ని వర్గాల ప్రజలు ఈ కట్టపై ఉదయం, సాయంత్రం వచ్చి ఉపశమనం పొందేలా, ప్రకృతిని ఆస్వాదించేలా, ఆనందపరవశులయ్యేలా పనులు చేపడుతున్నామని తెలిపారు. సుందరీకరణ పనులు మరింత వేగంగా చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టింకురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ జూలాజికల్ పార్కుకు ఐదవ సారి ఐఎస్ఓ సర్టిఫికెట్


తెలంగాణ జూ పార్కుల డైరెక్టర్ డాక్టర్.ఎస్.సునీల్ హీరామత్,జూపార్కు క్యూరేటర్ జె.వసంతకు ఐఎస్ఓ సర్టిఫికెట్‌ను ప్రధానం చేస్తున్న హెచ్‌వైఎం ఎండి ఎ.శివయ్య

**చార్మినార్,నవంబరు 21 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కు ఐదవసారి ఐఎస్ఓ సర్టిఫికెట్‌సాధించింది.ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ (ఐఎస్ఓ) హెచ్‌వైఎంకు చెందిన ప్రతినిధులు నెహ్రూ జూలాజికల్ పార్కును సందర్శించారు .నెహ్రూ జూలాజికల్ పార్కులోని పరిశుభ్రత,రికార్డులు, జూపార్కును సందర్శించటానికి వస్తున్న పర్యాటకులు కోసం కల్పించిన సౌకర్యాలు,జూపార్కులోని జంతువుల పరిరక్షణ కోసం తీసుకున్న జాగ్రత్తలతో పాటు పలు అంశాలను పరిశీలించిన అనంతరం హెచ్‌వైఎం బృందం 2024--25 సంవత్సరానికి జూ పార్కును ఐఎస్ఓ సర్టిఫికెట్‌కు ఎంపిక చేసింది.కాగా జూ పార్కులో గురువారం జరిగిన కార్యక్రమంలో హెచ్‌వైఎం మేనేజింగ్ డైరెక్టర్ ఎ.శివయ్య (ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ పివిటి లిమిటెడ్ హైదరాబాద్ ) తెలంగాణ జూ పార్కుల డైరెక్టర్ డాక్టర్. ఎస్.సునీల్ హీరామత్, జూపార్కు క్యూరేటర్ జె.వసంతకు ఐఎస్ఓ (9001:2015) 2024--25 సర్టిఫికెట్‌ను ప్రధానం చేశారు.నెహ్రూ జూలాజికల్ పార్కుకు వరుసగా ఐదవ సారి ఐఎస్ఓ సర్టిఫికెట్ లభించటం పట్ల జూపార్కుకు చెందిన ఉద్యోగులు,సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

### నేత్రపర్వం మాంధాత చరిత్ర తాత్విక నాటకం

**నాంపల్లి, నవంబరు 21 ప్రభాతవార్త :** జనపదం థియేటర్ రిపర్టరి ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో మాంధాత చరిత్ర తాత్విక నాటకం నేత్రపర్వంగా ప్రదర్శింపబడింది. గత 40 సంవత్సరాలు ఆధునికానంతర నాటకాలను దేశవ్యాప్తంగా ప్రదర్శిస్తున్న జనపదం నాటక రిపర్టరి ఈ అద్భుతమైన నాటకాన్ని 20మంది నటీనటులతో ప్రఖ్యాత తెలంగాణ జానపద చిందుయక్షగాన శైలిలో ప్రదర్శించడం విశేషం. చెర్విరాల బాగయ్య రచించిన ఈ నాటకాన్ని ప్రముఖ యక్షగాన గురువు చిందులశ్యాం, ప్రముఖకవి, నటుడు, దర్శకుడు శ్రీనివాస్ దెంచనాల దర్శకత్వంలో ప్రదర్శించారు. శ్రీరామచంద్రుడికి ఎన్నో సంవత్సరాల ముందు ఆయన వంశానికి చెందిన మాంధాత మహారాజుకు, ఆయన ప్రత్యర్థి మహిళారూపంలోని విధి నాంచారికి జరిగిన సంఘర్షణలో విడిపోవడం, రాజు గెలవడం ప్రేక్షకుడిలో తాత్విక ప్రశ్నల్ని రేకెత్తించింది ఈ నాటకం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు, తెలంగాణ శాసనమండలి సభ్యుడు సిరికొండ మధుసూదనాచారి, సంస్థ వ్యవస్థాపకుడు దెంచనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొని కళాకారులను ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

### భారీగా హవాలా నగదు పట్టివేత..ముగ్గురు అరెస్టు

**హైదరాబాద్, నవంబరు 21 ప్రభాతవార్త :** కోఠిలో భారీగా హవాలా నగదు పట్టుబడింది. గురువారం కోఠిలోని గుజరాతీ గల్లీలో ముగ్గురు వ్యక్తులు యాక్టివా బైక్‌పై ఓ బ్యాగ్ లో రూ.22 లక్షల నగదును తరలిస్తుండగా పట్టుకున్నారు సుల్తాన్‌బజార్ పోలీసులు. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి దగ్గరర నుండి ఒక యాక్టివాతో పాటు 22 లక్షల నగదును స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. సీజ్ చేసిన నగదును ఇన్కామ్ టాక్స్ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## హైటెన్షన్ వైర్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలి

**-డిప్యూటీ సీఎంకు వినతి**


డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**తార్నాక, నవంబర్ 21 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆదం సంతోష్ కుమార్ ఆదేశాలమేరకు డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు గాంధీ భవన్‌లో డివిజన్ కాంగ్రెస్ శ్రుణులు గురువారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. గాంధీ భవన్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి జీడీ అమర్ నాథ్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు బ్రహ్మజీ కాలనీ వసులతో కలిసి హైటెన్షన్ వైర్ల సమస్యపై వివరించా రు. గత 50 సంవత్సరాలుగా కాలనీలో హైటెన్షన్ వైర్ల సమస్యపై వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు దుర్గయ్య, బాల్‌రాజ్, రమేష్ కుమార్, శ్రీనివాస్, హనుమంత, శశాంక్, పవన్‌కుమార్, గోపాల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మండల స్థాయి చెకుముచ సైన్స్ టాలెంట్ టెస్ట్

**తలకొండపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త** జన విజ్ఞాన వేదిక తెలం గాణ ఆధ్వర్యంలో ఈరోజు తలకొండపల్లి మండలంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. కే చాంప్ల నాయక్ మండల విద్యాధికారి తలకొండపల్లి మండలం గారు మరియు ఝాన్సీలక్ష్మి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులు శాస్త్రీయ అవగాహన అలవర్చుకోవాలని మూఢ నమ్మకాలను విడనాడాలని శాస్త్రీయ విజ్ఞానం మానవ జీవితంతో ము డిపడి ఉంటుందని అందుకని ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథంతో మెల గాలని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు రాములయ్య గారు మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెం దాలంటే శాస్త్ర దృక్పథంతో ప్రభుత్వాలు ప్రజలు నడుచుకోవాలని తెలి యజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమం విభా గంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గట్టు ఇప్పలపల్లి విద్యార్థులు అనూష, అరుణ్ కుమార్, రామ్ చరణ్, తెలుగు మాధ్యమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తలకొండపల్లి విద్యార్థులు ప్రసాద్,వినయ్, నందిని మరియు ఆశ్రమ పాఠశాలల విభాగంలో కేజీబీవీ తలకొండపల్లి విద్యా ర్థినిలు బింధు, షేర్వానీ,అక్షిత జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ కు ఎంపిక కాబడినారని తెలియజేశారు. విజేతలకు బహుమతులు సర్టిఫి కెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పండుగ అంజయ్య ఎల్ ఎఫ్ ఎ ల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అరవింద్ శ్రీనివాసులు, రా ధా, వెంకట్ పవర్, విజయ, శ్రీరాములు, విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వ కళాశాల నిర్మాణం కోసం విరాళం

**అభినందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రముఖులు**



ఎమ్మెల్యే శంకర్‌కు విర్నాళ అందజేస్తున్న వినయ్ కుమార్ యాదవ్

**నందిగామ నవంబర్ 21 ప్రభాతవార్త** స్పందించే దానగుణం ఎల్లప్పు డూ పరిమళిస్తుందనడానికి తుమ్మల నరసింహులు యాదవ్ రుజువు చేశారు. షాద్నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మా ణానికి తన వంతు సహాయంగాతన కుమారుడు వినయ్ కుమార్ యా దవ్ చేతుల మీదుగారూ.51 వెలు విరాళంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అందజేశారు. సేవా దృక్పథాన్ని చాటుకున్న తుమ్మల నరసింహులు యాదవ్‌ను మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డిల్లో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువుల కోసం, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం తనతో చేయి చేయి కలుపుతూ ముందుకు వస్తున్న దాతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో చెంది తిరుపతిరెడ్డి, కుమార్ గౌడ్, బాబారాలీఖాన్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మాలల సింహగర్జన సభకు తరలిరావాలి

**ఏకుల వెంకటయ్య, దార లింగం పిలుపు**

**నందిగామ నవంబర్ 21 ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణ విషయంలో మా లలకు అన్యాయం జరగకుండా అందరం సంఘటితం కావలసిన అవస రం వచ్చిందని డిసెంబర్1 వ తేదీన హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో మధ్యాహ్నం జరిగే మాలల సింహ గర్జన సభకు భారీ సంఖ్యలోమా లలు తరలిరావాలని నందిగామ మాల మహానాడు నాయకులు ఏ కుల వెంకటయ్య, ధారలింగంలు పిలుపునిచ్చారు. గురువారం నందిగామ మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ కాలనీలో నియోజకవర్గం కన్వీనర్ డాక్టర్ బుచ్చన్న ఆధ్వర్యంలోజరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో మాలల జనాభా తక్కువగా ఉందని, రాజకీయంగా వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని దుష్ప్రచారం జరుగుతుందన్నారు. దుష్ప్రచారాన్ని అందరం ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్, ప్రభయ్య, కో కన్వీనర్లు రామ కృష్ణ, జనార్దన్, అర్జున్ కుమార్, నర్సింలు, రామచంద్రయ్య, మహే ష్, యాదయ్య, జంగయ్య, సాయి ప్రేమ్, ప్రభయ్య, ఏకుల జంగ య్య, అంజయ్య, శ్రీకాంత్, రమేష్ తదితరులు ఉన్నారు.

## మల్లేష్ కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నా



**కేశంపేట నవంబర్ 21 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని పోమాల్ పల్లి గ్రామానికి చెందిన కేశంపేట మల్లేష్ గత వారం రోజుల క్రితం లేమామిడి గ్రామ శివారులో రోడ్డు ప్రమాదానికి గురై ఉస్మాని యా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఈ ప్రమాదానికి కారకుడైన లేమామిడి గ్రామానికి చెందిన నందాచారి అని మృతుడి కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు నందాచారి పై చట్టరీత్యా చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి సరైన న్యాయం చేయాలంటూ మల్లేష్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పోమల్ పల్లి గ్రామస్తులు గురువారం లేమామిడి గ్రామంలో రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. ఆమనగల్ నుండి షాద్ నగర్ వైపు వెళ్లే బస్సులకు, కార్లు, బైకులకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో అటువైపుగా ప్రయాణించే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురైనందువల్ల కేశంపేట సిఐ నరహరి, ఎస్సై రాజ్ కుమార్ తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని మల్లేష్ కుటుంబ సభ్యులకు తగు న్యాయం చూస్తామని లేనిపక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బాధిత కుటుంబ సభ్యులను ఒప్పించి ధర్నా విరమింప చేశారు.

## సొంత ఖర్చులతో గుంతలను పూడ్చిన కాంగ్రెస్ నాయకులు

**కేశంపేట నవంబర్ 21 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని వేముల నర్వ గ్రామం చింతకుంటపల్లి గ్రామం మీదుగా కొండారెడ్డిపల్లికి వెళ్లే బీటీ రోడ్డు గుంతల మయంగా మారింది. వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి కంకర తెలింది. ఈ రహదారి పై ప్రయాణించాలంటే వాహనదారులు నరకయా తనను అనుభవిస్తున్నారు. గుంతలతో రోడ్డు ప్రమాదాలు కూడా జరిగాయి ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసిన చింతకుంటపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లు శ్రీధర్ రెడ్డి , అనేమోని మల్లేష్ యాదవ్ బిటి రోడ్డు కు తమ సొంత ఖర్చులతో తాత్కాలిక మరమ్మత్తు పనులను చేపట్టారు. రోడ్డుపై గుంతలు ఏర్పడ్డ చోట మట్టిని పోయించారు. దీంతో వాహనదారులకు ప్రయాణం కొంత సుగమం అయింది. రోడ్డు మరమ్మత్తులు చేయించడంతో గ్రామ ప్రజలతో పాటు వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలుగడ్డ మల్లేష్ యాదవ్, అనేమోని జంగయ్య, లింగం యాదవ్ , వట్టెల రమేష్ , అనేమోని శ్రీ యాదవ్, కుమ్మరి రాజు , వట్టెల నరేష్ , కుమ్మరి రమేష్, జంగయ్య, శంకర్, పోచమోని మల్లేష్, అశోక్, షేర్ ఖాన్ పాల్గొన్నారు.



అలూరు గ్రామంలో పత్తి కోనుగోలు కేంద్రంను ప్రారంభిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

## పత్తి రైతులకు మద్దతు అందించడమే లక్ష్యం

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**చేవెళ్ళ, నవంబర్ 21, ప్రభాతవార్త** పత్తి రైతులకు మద్దతు ధరను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతుందని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాద య్య అన్నారు. గురువారం చేవెళ్ల మండలం అలూరు గ్రామంలో పత్తి కోనుగోలు కేంద్రంను చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ తేమ తక్కువ ఉండి చెత్తాచెదారంలేని నాణ్య తగల పత్తిని తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలన్నారు. రైతులు దళారు లకు పత్తిని విక్రయించవద్దని, దళారులను నమ్మిమోస పోవద్దన్నారు. రైతుల కు అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పించంతో పాటు పండించిన పంట లకు మద్దతు ధరను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధు సూదన్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి,చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి,రామన్నగూడ మాజీ సర్పంచ్ శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ మల్లేష్ యదవ్, నాయ కులు మదుసూదన్‌రెడ్డి,శ్రీనివాస్‌గౌడ్ తదితులు పాల్గోన్నారు.

## కులగననను విజయవంతం చేయండి

**-నేషనలిస్ట్ కాంగ్రెస్ నాయకుడు ప్రతినిధి వైద్య ప్రవీణ్ కుమార్**



ప్రవీణ్ కుమార్ ఇంటికి వచ్చి సర్వే విరాలను అడిగి తెలుసుకుంటున్న అధికార ప్రతినిధి శరద్ చంద్ర పవార్

**చేవెళ్ళ, నవంబర్ 21, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగ ననను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని నేషనలిస్ట్ కాంగ్రెస్ యువనా యకుడు వైద్య ప్రవీణ్ కుమార్ అన్నారు.నేషనలిస్ట్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి శరద్ చంద్ర పవార్ సర్వేలో భాగంగా గురువారం నగరం లోని నేషనలిస్ట్ కాంగ్రెస్ యువనాయకుడు ప్రతినిధి వైద్య ప్రవీణ్ కుమార్ ఇంటికి వచ్చి సర్వే విరాలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా నేషనలిస్ట్ కాంగ్రెస్ యువనాయకుడు ప్రతినిధి వైద్య ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు ఎటువంటి అపోహలకు పోవద్దని, సర్వేలో అన్ని కులాల సమగ్ర నివేదక ప్రభుత్వంకు చెరుతుందన్నారు. అన్ని కులాలు అర్ధికంగా రాజకీయ సామాజిక అభివృద్దికి బాటలు వేస్తుందన్నారు.సమగ్ర కు లగనన వలన స్థానిక రాజకీయ రిజర్వేషన్‌లు ఆధారపడి ఉంటుందన్నారు. కోలను నాగరా జు జనార్ధన్, జయక్రిష్ణా, శ్రీరామ క్రిష్ణా,రవికుమార్ పాల్గోన్నారు.

## డ్వాక్రా అదనపు భవన నిర్మాణానికి భూమిపూజ



అదనపు భవంతుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన చైర్మన్ కొండల్‌రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త:** రాజీవ్ గృహకల్ప కాలనీ లోని అన్ని వార్డుల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నో జిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో దాదాపు 15 లక్షలతో నిర్మిం చతలపెట్టిన డ్వాక్రా అదనపు అంతస్తు భవంతికి గురువారం చైర్మన్ కొండల్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ అకిటి శైలజాబాల్‌రెడ్డి, స్థానిక నాయకులు ఆంజనేయులు, రమేశ్, ప్రశాంత్, నారాయణ, తుకారాం, రేణుక, జానకి, పద్మ, వనీత, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక తెలంగాణ-చెకుముకి సైన్స్ సంబరాలు



పోటీ పరీక్షలలో పాల్గొన్న విద్యార్థులు

**బొంరాస్‌పేట్,నవంబర్ 21,ప్రభాతవార్త :** చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా గురువారం మండల స్థాయి పోటీ పరీక్షను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంరాస్ పేట్ లో నిర్వహించడం జరిగింది. ఈ పోటపరీక్షకు చౌదర్పల్లి, రేగడి మైల్వార్ ,ట్రైబల్ వెల్ఫేర్ బొట్లవాని తండా పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. చెకుముకి పోటీ పరీక్షలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంరాస్ పేట్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. అభ్యాస్, కీర్తన ,సుహాసిని, తెలుగు మీడియం విద్యా ర్థులు సమీనా, లక్ష్మీబాయి, పల్లవి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వహకులు బాకారం మల్లయ్య పరీక్షా పారదర్శకంగా అందరి సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి హరిలాల్ విద్యార్థులను అభినందించి, సైన్స్ ,శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భవిష్యత్తులో శాస్త్ర వేత్తలుగా రాణించాలని అభినందించి వారికి ప్రశంస పత్రాలు, బుక్స్, స్నాక్స్, పెన్నులు బహు కరించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ ఉపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, అనిల్ కుమార్, చంద్ర శేఖర్, భవాని, విక్రమ్ సింగ్, సుభాష్ , నాగరాజు, ఇజాజ్ హైమద్, కాశయ్య, రామకృష్ణ, మహేందర్, వేణు గోపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యావంతుల వేదిక పెన్నుల పంపిణీ

**బొంరాస్‌పేట్,నవంబర్ 21,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర విద్యావంతుల వేదిక కార్యదర్శి రవీందర్ గౌడ్ దుద్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 250మంది విద్యార్థులకు పె న్నలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. దాతలు ముందుకు వచ్చి తమకు తోచిన సహాయం చేయాలనీ అయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మ దేవాలయానికి భారీ విరాళం

**షాద్‌నగర్, నవంబరు 21 (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణంలోని బైపాస్ రోడ్డు యాదవ కాలనీలోగల బంగారు మైసమ్మ దేవాలయ అభివృద్ధికి పట్టణానికి చెందిన బీఆర్ఎస్ యువనేత నందారం అశోక్ యాదవ్ రూ.3.69 లక్షలను విరాళంగా ప్రకటించారు. గురువారం యాదవ కాలనీ పెద్దలు నడికుడ రఘునాథ్ యాదవ్, అశోక్ యాదవ్, సంతోష్ యాదవ్, రవికుమార్ యాదవ్, సురేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, గోపాల్ యాదవ్, తదితరులు నందారం అశోక్ యాదవ్‌ను అభినందించారు.



కొనుగోలు కేంద్రంను ప్రారంభం చేస్తున్న నాయకులు

## ప్రభుత్వం కొనుగోలు కేంద్రంలో రైతులకు మద్దతు ధర

**బొంరాస్‌పేట్,నవంబర్ 21,ప్రభాతవార్త :** దుద్యాల మండలం పోలేపల్లి గ్రామంలో పిఏసీఎస్ అధ్యక్షులు జయకృష్ణ, జిల్లా గ్రంథాలయ చెర్మన్ రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం సూచించిన విధంగా రైతులు ధాన్యంను సరైన తేమ శాతం వచ్చే వరకు ఎండబెటి కొనుగోలు కేంద్రంకు తీసుకొని రావాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో మద్దతు ధర లభిస్తుంది అని దళారులను నమ్మి మోసపోవద్దు అన్నారు. కొనుగోలు కేంద్రంలో దొడ్డు రకం, సన్న రకం ధాన్యంను కొనుగోలు చేయ డం జరుగుతుంది అన్నారు. సన్న రకం వడ్లకు 5వందల రూపాయలు బో నస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సిములు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములు గౌడ్, కొనుగోలు కేంద్రం సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన చెకుముకి మండల స్థాయి పోటీలు




గెలుపొంది విజేతలకు బహుమతులు అందజేసిన ఉపాధ్యాయులు

**మాడ్గుల, నవంబర్ 21,ప్రభాతవార్త :** మాడ్గుల మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటీ పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాల పోటీలను జిల్లా కన్వీనర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇర్విన్ ప్రధానోపాధ్యాయులు శ్రీ పర్వతాలు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ పోటీలలో మాడ్గుల జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల, ఇర్విన్ ఉన్నత పాఠశాల కొలుకులపల్లి ఉన్నత పాఠశాల, అవురుపల్లి పాఠశాల కలకొండ పాఠశాల నాగిల్ల మరియు సెయింట్ మేరీస్, నవోదయ, రెయిన్బో ప్రైవేట్ పాఠశాలలు పాల్గొన్నాయి ప్రభుత్వ పాఠశాల నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇర్విన్ తెలుగు మరి ఇంగ్లీష్ మీడియంలలో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయి పోటీలకు ఎన్నిక కావడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాల నుండి సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల జిల్లా స్థాయి పోటీకి ఎన్నిక కావడం జరిగిందని పర్వతాలు తెలిపారు . ఈ కార్యక్ర మంలో మండల విద్యాధికారి సర్దార్ నాయక్ గారు మాడ్గుల ఉన్నత పాఠ శాల హెచ్ఎం సుదర్శన్ కొలుకులపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం బాల నాగయ్య, మాడ్గుల మండల టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు దేవయ్య , రామ కృష్ణ, రవీందర్ జగన్ నాగార్జున రేఖ మేడం యాదయ్య వివిధ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను ప్రోత్సహిస్తూ జయప్రదం చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ప్రతి విద్యార్థికి, గెలుపొందిన వారికి రెయిన్బో ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ జగన్ సొంత ఖర్చుతో బహుమతులను అందించారాని అయన తెలిపారు .ఈనెల 28వ జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు విజయం సాధించాలని కోరారు.

## నిబంధనలకు విరుద్దంగా స్పౌజ్ ఉపాధ్యాయ బదిలీలు పొందిన వారిపై క్రమ శిక్షణ చర్యలు..డిఇఓ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 21, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీలలో నిబంధనలకు విరుద్దంగ 11మంది ఉపాధ్యాయులు స్పౌజ్ బదిలీలు పొందినట్లు, వీరిలో ఇద్దరు హైకోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నారని, ఆ స్టే వెకెట్ కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు, మిగతా 9మంది ఉపాధ్యాయులపై క్రమశిక్షణ కింద చార్జస్ ప్రేమ్ చర్యలు తీసుకోవటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఐ.విజయకుమారి పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో డిఇఓ కార్యాలయం నుంచి ప్రకటనను విడుదల చేశారు. పలు ఉపాధ్యాయ జెఎసి సంఘాలు స్పౌజ్ ఉపాధ్యాయుల బదిలీల అవతవకలపై విచారణ చేపట్టాలని లేకుంటే ధర్నాకు దిగుతామని డిఇఓకు ఇటీవల ధర్నా నోటీసు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై డిఇఓ ఉపాధ్యాయ సంఘాల జెఎసి ప్రతినిధులతో సమావేశం కూడ కావటం జరిగింది. దీనికి డిఇఓ విజయకుమారి స్పందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుంచి అధికారికంగ ఉపాధ్యాయ బదిలీలు స్పౌజ్ ద్వారా పొందిన వారిపై క్రమశిక్షణ కింద చార్జెస్ ప్రేమ్ చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించారు. అయితే దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలో ఇటీవల జరిగిన ఉపాధ్యాయల బదిలీల కౌన్సిలింగ్‌లో స్పౌజ్ కేటగిరిలో 11మంది ఉపాధ్యాయులు వారి స్పౌజ్‌కు సమీపంలో గల ఖాళీ పోస్టులను ఎంపిక చేసుకొనకుండ వారికి అనుకూలంగ వెబ్ కౌన్సిలింగ్ నందు స్పౌజ్ కేటగిరిలో ఇతర ఖాళీ పోస్టులలో నిబంధనలకు విరుద్దంగ ఎంచుకోవటం జరిగిందన్నారు. వారిపై క్రమ శిక్షణ చర్యలలో భాగంగ చార్జెస్ ప్రేమ్ చేయటం జరుగుతుందన్నారు. ఇట్టి చార్జెస్‌పై ఇద్దరు ఉపాధ్యాయులు హైకోర్టును ఆశ్రయించి స్టే ఉత్తర్వులు పొందటం జరిగిందని, స్టే పొందిన వారిలో వై.రామేశ్వర్ కాప్రా స్కూల్, అనిల్‌కుమార్ బోడుప్పల్ స్కూల్స్ వారు ఉన్నట్లు వివరించారు. హైకోర్టు నందు స్టే ఎత్తివేతకు జిల్లా నుంచి వెకెట్ పిటిషన్‌ను సమర్పించటం జరిగిందన్నారు. స్పౌజ్ కేటగిరికి విరుద్దంగ బదిలీకాబడిన ఇతర ఉపాధ్యాయుల వివరాలు ఇలా ఉన్నాయి. ఉపాధ్యాయులు వై.స్మితారాణి సూరారం స్కూల్, డి.అంజని ఆర్‌పి స్కూల్, సిహెచ్ సునిత నెరడ్‌మెట్ స్కూల్, వై.శ్రీలత మేడ్చల్ జి.స్కూల్, జి.శైలజ హబ్సిగూడ స్కూల్, జి.సృజన వివేక్‌నగర్ స్కూల్, జి.అరుణాదేవి సాయినగర్ స్కూల్, కీర్తి ఫీర్జాదిగూడ స్కూల్, జి.స్వర్ణలత అంబేద్కర్‌నగర్ స్కూల్స్ వారు ఉన్నట్లు తదుపరి ఉత్తర్వులను అనుసరించి స్పౌజ్ మిస్ యూజ్ చేసిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుం దన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి నందున ఈ విషయంపై పలు ఉపాధ్యాయ సంఘాల వారు 21న చేపట్టాలనుకున్న ధర్నాను తాత్కా లికంగ వాయిదా వేసుకోవటం జరిగింది. ఈ స్పౌజ్ ఉపాధ్యాయుల బదిలీ అవకతవకల విషయం ఉపాధ్యాయ వర్గాల్లో జిల్లాలో చర్చనీయాంశంగ మారింది.

## మూఢనమ్మకాలను విడాలి

**శాస్త్రీయ దృక్పథంతో మెలగాలి మండల విద్యాధికారి చంద్రశేఖర్**

**కేశంపేట నవంబర్ 21 ప్రభాతవార్త** కేశంపేట మండల కేంద్రంలోని జన విజ్ఞాన వేదిక లో గురువారం కేశంపేట్ మండల విద్యా కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రశేఖర్ హాజరయ్యారు. విద్యార్థినీ విద్యార్థులు శాస్త్రీయ అవగాహన అలవర్చుకోవాలని మూఢనమ్మకాలను విడనాడాలని శాస్త్రీయ విజ్ఞానం మానవ జీవితంతో ఎంతో ముడిపడి ఉంటుందని అందుకని ప్రతి ఒక్కరు శాస్త్రీయ దృక్పథంతో మెలగాలని ఆయన విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. జన విజ్ఞాన వేదిక డివిజన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ పాషా మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలంటే శాస్త్ర దృక్పథంతో ప్రభుత్వాలు ప్రజలు నడుచుకోవాలని యువత శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పరీక్షలలో ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమం విభాగాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపేట విద్యార్థులు జేరవన్ కే శివశంకర్, తెలుగు మాధ్యమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపేట విద్యార్థులు ఎస్ భవ్య శ్రీ, ప్రైవేట్ స్కూల్ తొమ్మిది రేకుల లోని రామకృష్ణ హై స్కూల్ విద్యార్థులు కే శ్రీహరి, ఎల్ ఆదిత్య, కృష్ణ జిల్లా స్థాయి సైన్స్ సంబరాలకు ఎంపికయ్యారు ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ కేశంపేట ప్రధాన ఉపాధ్యాయురాలు విద్యావతి, మరియు జెవివి కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదులో పాల్గొన్న బిజెపి నాయకులు

## స్థానిక సంస్థలలో సత్తా చాటాలి

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 21,ప్రభాతవార్త:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో తమ పార్టీ సత్తా చాటాలని బీజేపి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూ పాలచారి అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఆర్య సమాజ్ భవనంలో నిర్వహించిన క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బీజెపి సభ్యత్వ నమోదు అధికంగ ఉండాలని అన్నారు. వచ్చే ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థులకు గెలిపించుకోవాలని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సభ్యత్వ నమోదు మండల ఇంచార్జీ కక్కునూరి వెంకటేష్‌గుప్త, మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య, రాజు,, శ్రీశైలం, విఠల్, భీమయ్య, హరీష్, నవీన్, సాయిరామ్, రవీందర్‌రెడ్డి, మల్లేష్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయికి విద్యార్థుల ఎంపిక



జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 21 ప్రభాతవార్త:** చెకుమకి పరీక్షలలో మెగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపధ్యాయురాలు సనీత గురువారం తెలిపారు. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చౌదరిగూడ జిల్లా పరిషత్ ఉనత్న పాఠశాలకు చెందిన పూజిత, కీర్తన, సింధులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

## తండ్రికి తగ్గ తనయులుగా భూపతి దాసు కుమారులు



ఆనంతరం కుమారుడు ప్రేమ్‌కుమార్‌తో తల్లిదండ్రులు దాసు భాషమ్మ

**యాచారం, నవంబర్, 21 ప్రభాతవార్త** ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన కుమా రులను ప్రభుత్వ పాఠశాలలో చదివించి పోలీసు ఉద్యోగాల్లో ఏక కాలంలో ఎంపిక కావడంతో ఉపాధ్యాయులు భూపతి దాసు గ్రామంలో అందరికీ ఆదర్శంగా నిలిచాడు. యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన భూపతి దాసు వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. నిరుపేద కుటుంబం సాధారణ జీవితం నుంచి 2002 సంవత్సరంలో ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం సాధించి ఎన్నో ఇబ్బందులు గురైతు తన కుమారులను ప్రభుత్వ పాఠశాలలోనే చదివివించారు.2024 పోలీసు పోటీ పరీక్షలు వ్రాసిన ఇద్దరు కుమారులు ప్రేమ్ కుమార్, నిశాంత్ కుమార్లకు ఎంపికై ఉద్యోగాలు సాధిం చడంలో ఆయన ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. గురువారం కరీంనగర్ లో ప్రేమ్ కుమార్ 9 నెలల పోలీసు శిక్షణ పూర్తి చేసుకొని పాస్ అవుట్ అనంతరం ఏర్పాటు చేసిన పరేడ్ కార్యక్రమానికి ఉపాధ్యాయులు భూపతి దాసు భాషమ్మ హాజరై తన కుమారుని తిలకించి ఆనందాన్ని పంచుకున్నారు. చిన్న కుమారుడు నిశాంత్ కుమార్ ట్రైనింగ్ డిసెంబర్ లో పూర్తి అయి పాసింగ్ అవుట్ కానుంది. కష్టాల్లో ఉంటూ సాధారణ జీవితం జీవించిన దాసుభాషమ్మ కల నెరవేరింది. కానిస్టేబుల్ ఉద్యోగాల్లో పనిచేస్తూనే ఉన్నత ఉద్యోగాలకు ప్రయత్నం చేసే లక్ష్యం ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

**యాచారం, నవంబర్, 21 ప్రభాతవార్త** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని యాచారం మండల అధ్యక్షులు నీలం శ్రీకాంత్ ముదిరాజ్ ఆదేశాల మేరకు మొండి గౌరెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు తీగల దశరథ ముదిరాజ్ ముదిరాజ్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు తీగల దశరథ ముదిరాజ్మాట్లాడుతూ.. ముదిరాజుల చిరకాలవాంచ అయిన బీసీడీ గ్రూప్‌లో నుండి బీసీఏ గ్రూప్ లోకి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 50 లక్షల మంది ముదిరాజ్ లు ఉన్న విద్య, ఉద్యోగ, రాజకీయంగా, ఆర్థికంగా,ఇప్పటికీ వెనుకబడి ఉన్నారని ముదిరాజుల సమస్యల పరిష్కారానికి అందరూ ఐకమత్యంగా ఉండి పోరాటం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తేరటి భరత్ కుమార్ ముదిరాజ్, మండల నాయకులు మాదం జంగయ్య ముదిరాజ్ పెద్దమ్మ యాదయ్య ,మాదం బుచ్చయ్య , పరశమున్ జంగయ్య, కూర రాములు మాదం రవి సంగం బాలయ్య ,మహేందర్, శ్రీకాంత్ మధు, యారా మహేష్, కర్నాటి యాదయ్య, ఆంజనేయులు, మధు,విజేందర్ ,మేకల అశోక్ తదితర ముదిరాజ్ పెద్దలు కుల సభ్యులు పాల్గొన్నారు..

## ఘనంగా ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవ వేడుకలు

**శామీర్‌పేట, నవంబరు 21, ప్రభాతవార్త**

ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవం సందర్భంగ ఉప్పరిపల్లి గ్రామంలో మేడ్చల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం కమిటీ మెంబరు కర్కపట్ల రాముము దిరాజ్ ముదిరాజ్ మహాసభ జెండాను ఆవిష్కరించారు. గురువారం శామీర్‌పేట ఉమ్మడి మండలం లోని ఉప్పరిపల్లి గ్రామంలో శామీ ర్‌పేట ఉమ్మడి మండల మత్స్యకారుల సంఘం ఆధ్వ ర్యంలో ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవ వేడుకలు మండల అధ్యక్షులు, జిల్లా కమిటీ మెంబర్ కర్కపట్ల రాముముదిరాజ్ ఆధ్వర్యం లో వేడుకలు జరిగాయి. ముదిరాజ్‌లు, మత్స్యకారులు ప్రపంచ మత్స్యకార్మికుల దినోత్స వాన్ని వారు ఘనంగ జరుపుకు న్నారు. ఈ సందర్భంగ జిల్లా కమిటీ మెంబర్ కర్కపట్ల రాము ముదిరాజ్ మాట్లాడుతూ ముది రాజ్‌ల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పరిపల్లి మత్స్యశాఖ ప్రధాన కార్యదర్శి మైనబోయిన శంకరయ్య ముదిరాజ్, గ్రామ మాజీ సర్పంచులు కట్టెల రవీందర్‌ముదిరాజ్, వల్లపు రాంచం దర్‌ముదిరాజ్, మత్స్యకా రుల సంఘం ఉపాధ్యక్షులు కుంట రమేశ్, వి.రాజు, కె.బాలకృష్ణ, ఆంజనేయులు, యాదగిరి, శ్రీను, గణేశ్, శ్రీకాంత్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF HON'BLE III Additional Junior Civil Judge-cum-III Addl Judicial Magistrate of first class AT :: RANGAREDDY DISTRICT At: L.B.Nagar**
**O.S. NO: 428 OF 2024**
Between:
**KAJAPURAM JYOTHI & OTHERS ...Plaintiffs 1 2 and 3**
And
**ANTHEDUPULA ANITHA & ALL CONCERNED ...Defendants 1 & 2**
**To All Concerned**
That the above-named plaintiffs are filed the above suit for declaration to declare them as Class-1 Legal Heirs of eceased Late P Nirmala who died intestate Dated 06.12.2023 Against you and another, said suit is posted on 27.11.2024 for objections. If any person or persons is /are having any objections may appear before the Hon'ble Court on dtd 27.11.2024 at 10:30 AM. Either in person or through an Advocate. Failing which the matter will be decided as per law in your Absence.
**SCHEDULE OF PROPERTY:-** All that place and parcel of Residential House No. 15-154 (PTI NO. 1177022710), admeasuring 60 sq.yds or 55.16 sq.mts in Having plinth Area 250 sr.feets, with A.C.C Sheets, situated at BADANGPET Village, Balapur Revenue Mandal, under TAHSILDAR, Ranga Reddy District under Badangpet Municipal corporation and bounded by:
NORTH : House No.16-102/1,
SOUTH : House No.15-155,
EAST : Neighbours House,
WEST : Road.
//By Order of the court//
Dated 13.03.2024
Advocate on record of the suit:
**Sd/- K. BHASKAR, Advocate**
H.No: 10-2-80, Saroornagar, Rangareddy,Telangana-500035,
**Ph-9000428672**

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

**కొడంగల్ రూరల్, నవంబరు 21, ప్రభాతవార్త** తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్య కార దినోత్సవం కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు, భారతదేశానికి, తెలంగాణకు కొడంగల్ అసెంబ్లీకి కొడంగల్ పెద్ద చెరువు సంఘ అధ్యక్షులు కిష్టయ్య, నారాయణ, నర్సిం లు, భవనప్ప శుభాకాంక్షలు తెలిపారు. కొడంగల్ అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులకు తీవ్ర అన్యాయం చేస్తుందని, ఎలక్షన్ కాకముందు ఒక మాట, ఎలక్షన్ అయినంక ఒక మాట, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే. బి సి డి గ్రూప్ నుండి ఏ గ్రూపు చేస్తామని, కామారెడ్డిలో. అప్పుడున్న పిసిసి అధ్యక్షులు ఇప్పటి ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వము అధికారం రాగానే ముదిరాజులకు అన్ని విధాల ఆదుకుంటామన్నారని మాట తప్పరన్నారు. ముదిరాజు ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం. ఇప్పుడు ముదిరాజులకు గుండు సున్నా చెబుతోంది. తెలంగాణలో. తెలంగాణలో 20 శాతం ఉన్న. ముదిరాజులకు. రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా అన్యాయం చేస్తుంది. రాజ్యాంగంలో. ఎస్సీ ఎస్టీలే విధంగా. హక్కులు ఉన్నాయో. ముదిరాజు బిడ్డలకు జనాభా ప్రాతిపదిక. రాజకీయం. ఉపాధి. మంత్రివర్గంలో. కార్పొరేషన్ పదవిలో. ఉద్యోగంలో. అన్ని విధాలా ముదిరాజులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## నేడు యంనంపేట్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, నవంబర్ 21, ప్రభాతవార్త:** విద్యుత్ పనుల నిర్వహణ కారణంగా శుక్రవారం యంనంపేట్‌లోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ బి.బలరాం తెలిపారు. ఘట్‌కేసర్ 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని 11 కెవి యంనంపేట్ ఫీడర్ పరిధిలో డిటిఆర్ నిర్వహణ, చెట్ల కొమ్మల తొలగింపు పనులు జరుగుతుండటంతో ఉదయం 11 గంటల నుంచి సాయంత్ర ం 4:30 గంటల వరకు పలుచోట్ల కరెంట్ ఉండదని ఆయన తెలిపారు. యంనంపేట్, స్వర్ణభూమి వెంచర్, శ్రీనిధి కళాశాల, సాయితేజకాలనీ, నవదుర్గనగర్, బిహేరి హోమ్స్ ఫేజ్-1, పేజ్-2, శ్రీనివాసకాలనీ, సప్తగిరికాలనీ, ఎంఎల్ఆర్ కాలనీ, శేషాద్రికాలనీ, నారాయణాద్రికాలనీ, వసంత విలాస్‌కాలల్లో కరెంట్ ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ బలరాం కోరారు.

## నేడు నారపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఘట్‌కేసర్, నవంబర్ 21, ప్రభాతవార్త:** నారపల్లి 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో 11 కెవి ఎపీ మీట్ ఫీడర్ పరిధిలో డిటిఆర్ నిర్వహణ, చెట్ల కొమ్మల తొలగింపు పనులు జరుగుతుండటంతో శుక్రవారం కరెంట్ ఉండదని నారపల్లి ఏఈ వి.ప్రదీప్‌కుమార్ తెలిపారు. నారపల్లి, మహాలక్ష్మీపురం, సప్తగిరికాలనీ, సురేందర్‌రెడ్డికాలనీ, బాబానగర్, గణేశ్‌నగర్‌లో ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహణ పనుల కారణంగా కరెంట్ ఉండదని, వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ ప్రదీప్‌కుమార్ కోరారు.

## వరికొయ్యల దహనంతో వాతావరణ కాలుష్యం

**ఘట్‌కేసర్, నవంబర్ 21, ప్రభాతవార్త:** రైతులు వరికొయ్యలను కాల్చకూడదని మండల వ్యవసాయాధికారి ఎం.ఎ.బాసిత్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని రైతువేదికలో ఆయన రైతులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. వరికొయ్యలను కాల్చడం ద్వారా భూమికి, వాతావరణానికి జరిగే నష్టాన్ని వివరించారు. భూమి పోషకాలకు నష్టం జరిగి నత్రజని, భాస్వరం, పొటాషియం, సేంద్రీయ పదార్థాలు దానితో పాటు పంటలకు ఉపయోగపడే వానపాములు ఇతర మిత్ర పురుగులకు నష్టం జరుగుతుందని తెలిపారు. కొయ్యకాళ్లను కాల్చడంతో భూమిలో పోషకాలు నశించి మొత ం బూడిద ఏర్పడుతుందని, ఇది పంటకు పనికిరాని పదార్థంగా నిలుస్తుందని, భూమిలో కలవడం వల్ల సేంద్రీయ పదార్థంగా మారిభూమికి సారాన్ని ఇస్తుందని, భూమిలో తేమ శాతం నిలుపుదలకు, భూభౌతిక పరిస్థితిని మెరుగుపరుపుందని, రైతులు కాల్చకుండా మట్టిలోనే కలుపుకొని భూమికి వాతారణ కాలుష్యానికి నష్టం జరుగకుండా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ విస్తరణాధికారి జగదీష్, రైతులు పాల్గొన్నారు.

## జంగమ కార్పోరేషన్ ఏర్పాటుచేయాలి

**-రాష్ట్ర జంగమ సమాజం కార్యదర్శి మఠం రాజశేఖర్**




**చౌడపూర్ నవంబర్ 21 ప్రభాతవార్త :** తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ఆధ్వర్యములో గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో బిసి కమిషన్ బహిరంగ విచారణ కార్యక్రమాన్ని నిర్వహించారు.. బహిరంగ విచారణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర జంగమసమాజం, కార్యాదర్శి మఠం రాజశేఖర్ పాల్గొని వారు మాట్లాడుతూ.... బిసి కులాలలో జంగమ కులం అత్యంత వెనుకబడినదని,రాష్ట్ర ప్రభుత్వం జంగమ కులానికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటుచేసి,జంగమ కులస్థుల అభివృద్ధి కి సహకరించాలన్నారు..హైదరాబాద్ లో ప్రత్యేక జంగమ సామాజిక భవనంతో పాటు, 100 కోట్లతో జంగమ కార్పొరేషన్ ద్వారా ఆర్థికంగా సాయం అందించి, పురోహితులైన జంగమాలకు వేద విద్య కోసం వీరశైవ ఆగమ గురుకులాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.. శివాలయాలలో అర్చకత్వము, పౌరోహిత్యమునకు అవకాశం ఇవ్వాలన్నారు.. దేవాదాయ ధర్మాదాయ శాఖల్లో ట్రస్ట్ బోర్డు మెంబర్లుగా, కార్పొరేషన్ చైర్మన్ లుగా నామినేటెడ్ పదవులను జంగ మాలకే ఇవ్వాలని, సమాజములో అత్యున్నత వర్గాల నుండి వివక్షకు గురి అవుతున్నామని, ప్రత్యేక చట్టము రూపొందించి, జంగమ కులస్థులకు అండగా ప్రభుత్వం నిలవాలని ఆకాంక్షించారు.

## మాక్ టెస్టులకు దరఖాస్తులు చేసుకోవాలి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, నవంబరు 20 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ దువారా తెలంగాణా పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారిచే నిర్వహించబడుచున్న గ్రూప్ 2 సర్వీసెస్ పరీక్ష కొరకు రెండు ఫ్రీ ఫుల్ లెంగ్త్ మాక్ టెస్టులు నిర్వహించుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి, కె.నవీన్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ...పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకొనుటకు 29.11.2024 చివరి తేదీ అన్నారు. ఈ యొక్క మాక్ టెస్టు డిసెంబర్ 02, 03, 09 మరియు 10వ తేదీలలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు నిర్వహించబడునని తెలిపారు. అర్హత గల మైనార్టీ అభ్యర్థులు తమ దరఖాస్తులను తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్, 3వ అంతస్తులోని జామియా నిజామియా కాంప్లెక్స్,గన్ ఫౌండ్రీ అబ్దుస్, హైదరాబాద్ కార్యాలయంలో సమర్పించాలని వెల్లడిం చారు. ప్రజలు సహకరించి తమ వివరాలు అందించాలని వారు కోరారు.

## ఏయూలో ఆరోగ్య పరీక్షల శిబిరం

**ఘట్‌కేసర్, నవంబర్ 21, ప్రభాతవార్త:** ఔషధరంగంలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది ప్రజల ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారని ఏయూ ఫార్మసీ డీన్ డాక్టర్ వసుధభక్షి అన్నారు. వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో 63వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలలో భాగంగా వింటాలాబ్స్ అనుసంధానంతో ఫార్మసీ విభాగం ఆరోగ్య పరీక్షల శిబిరం నిర్వహించింది. ఫార్మసీ డీన్ డాక్టర్ వసుధభక్షి, డాక్టర్ రజినిలు శిబిరాన్ని ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-1 సమన్వయకర్త డాక్టర్ జె.రాజేంద్రకుమార్, విభాగం సమన్వయకర్త బి.తిరుపతి, జాతీయ ఫార్మసీ వారోత్సవం సమన్వయకర్త డాక్టర్ మొహమ్మద్‌సాయిద్, డాక్టర్ సంతోషిప్రియ, వింటి ల్యాబ్ సిబ్బంది డాక్టర్ వివేక్‌కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# జనసాంద్రత గల ప్రదేశాలకు మెట్రో, కారిడార్స్,రవాణా సౌకర్యాలు కల్పించాలి

**జిల్లా బిజెపి అర్బన్ ఇన్‌చార్జి అధ్యక్షులు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 21, ప్రభాతవార్త**

నగర శివారులో ఉన్న మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ప్రాంతంలో జనసాంద్రత గల ప్రదేశాలకు మెట్రో, కారిడార్స్, రవాణా సౌకర్యాలు కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం నగర శివారులు అన్ని కూడ సమానంగ అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా బిజెపి అర్బన్ ఇన్‌చార్జి అధ్యక్షులు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో వివక్షత, నిర్లక్ష్య దోరణిని అవలంభిస్తున్నందున ఈ విషయంపై త్వరలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ కటర్జీని, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిలను కలిసి వినతిపత్రాలు సమర్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా తూంకుంటలో ఏర్పాటు చేసిన జిల్లా విలేకరుల సమావేశంలో జిల్లా బిజెపి అర్బన్ ఇన్‌చార్జి అధ్యక్షులు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ప్రాంతంలో ఎక్కువగా పేదలు, మధ్యతరగతి ప్రజలు వలసలు వచ్చి ఉన్నారని, అన్ని వర్గాల వారు ఉన్నారని, ప్రముఖ ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థలు జిల్లా పరిధిలో ఉన్నాయని, అన్ని రంగాలలో రాణిస్తున్నారని, నగరానికి ఉత్తర తెలంగాణ వైపున ఉన్న జిల్లాకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించటానికి ఫేజ్-2 ప్రాజెక్టులో మెట్రో, కారిడార్స్, రవాణా సౌకర్యాలు కల్పించటానికి పొందుపర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ప్రతిపాదిత మెట్రో హైదరాబాద్ ఫేజ్-2 ఉత్తర హైదరాబాద్ పట్ల పక్షపాత వైఖరి, నిర్లక్ష్యం, ఉత్తర మార్గాలను చేర్చటానికి అభ్యర్థనలు బిజెపి మేడ్చల్ జిల్లా యూనిట్స్ కోరుతున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ కోసం 6కారిడార్లతో భాగంగ ఎబిగా విభజించి మెట్రో రెండవ దశను ప్రతిపాదించిందని ఆయన అన్నారు. హైదరాబాద్‌కు దక్షిణ భాగాన ఉన్న వాటిని ప్రతిపాధించి నగరానికి ఉత్తర భాగాన ఉన్న మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ప్రాంతాలుగ ఉన్న బాలానగర్, సూరారం, గండిమైసమ్మ,దుండిగల్ రూట్, బోయినిపల్లి, సుచిత్ర, కొంపల్లి మేడ్చల్ రూట్, జూబ్లిబస్‌స్టేషన్ నుంచి అల్వాల్, తూంకుంట, శామీర్‌పేట రూట్, తార్నాకా, ఇసిఐఎల్, నాగారం, కీసర రూట్, ఉప్పల్, నారపల్లి, ఘట్‌కేసర్ రూట్, కూకట్‌పల్లి రూట్‌లు ఉన్నాయని, ఇవి మేడ్చల్, మెదక్, సంగారెడ్డి, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్‌జిల్లాతో కూడిన ప్రాంతాలకు ప్రజలు రాకపోకలు నిర్వహిస్తారని, వలసలు వచ్చి ఉన్న ప్రజలు అధికంగానే ఉంటారని, ఉత్తర తెలంగాణ ప్రాంతాలను కలిపే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధి ప్రాంతాలను ఫేజ్-2లో ప్రతిపాధించకపోవటం అన్యాయమని వివక్షత అని ఆయన విమర్శించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి హైదరాబాద్ ఫేజ్-2 ప్రాజెక్టు కింద ప్రతిపాదించి అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలని డాక్టర్ ఎస్.మల్లారెడ్డి కోరారు. హైదరాబాద్ నగర శివారులో ఉన్న వివిధ జిల్లాల ప్రజలు నివాసాలు ఉంటున్నారని 40శాతం వరకు మంది ఉంటారని వీరికి కూడ మెరుగైన సౌకర్యాలు కల్పించటానికి తగు చర్యలు తీసుకుని ఫేజ్-2లో పనులు చేపట్టటానికి ప్రతిపాదించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై కేంద్ర మంత్రులను, స్థానిక ఎంపి ఈటల రాజేందర్‌ను కూడ కలిసి వినతిపత్రాన్ని అందజేయనున్నట్లు వీరితో కలిసి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లటానికి బిజెపి కృషి చేస్తుందన్నారు. నగర శివారు ఉత్తర ప్రాంతంలోనూ కారిడార్స్, మెట్రో, రవాణా సౌకర్యాలు మెరుగుపర్చటానికి కృషి చేయాలని, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ప్రాంతంలో విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, ఐటి నిపుణులు, వ్యాపారవర్గాలు ఉన్నారని హైదరాబాద్ ఫేజ్-2 అభివృద్ధి ప్రతిపాధిత పనులను నగర ఉత్తర ప్రాంతాన్ని కూడ చేర్చాలని జిల్లా బిజెపి అర్బన్ ఇన్‌చార్జి అధ్యక్షులు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి డిమాండ్ చేశారు. త్వరలో ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకవెళతామని అన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా బిజెపి అర్బన్ ప్రధాన కార్యదర్శులు డి.విఘ్నేశ్వర్, గిరిధర్‌రెడ్డి, బిజెపి నాయకులు కాసుల ఈశ్వర్‌గౌడ్ పలువురు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా బిజెపి అర్బన్ ఇన్‌చార్జి అధ్యక్షులు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి,పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శులు డి.విఘ్నేశ్వర్, గిరివర్ధన్‌రెడ్డి, బిజెపి నాయకులు కాసుల ఈశ్వర్‌గౌడ్

## బిసి స్మశాన వాటిక అభివృద్ధికి కృషి

**తాండూరు, నవంబరు 21, ప్రభాతవార్త :** తాండూరు పట్టణంలోని బీసీ స్మశాన వాటిక అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తెలిపారు. బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి గురువారం తాండూరు పట్టణంలోని పోలీస్‌స్టేషన్ వెనుకాల ఉన్న బీసీ స్మశాన వాటికను సందర్శించారు. ఈ సందర్భంగా గత పదేళ్ల క్రితం నుండి స్మశాన వాటికను వైకుంఠదామంగా ఏర్పాటు చేయాలని నిధులు మంజూరు చేసినా అభివృద్ధికి నోచుకోలేదని రాజ్‌కుమార్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. స్మశాన వాటికలో దారి లేక, పిచ్చి మొక్కలతో ఇబ్బందికరంగా మారిందని అన్నారు. అంత్యక్రియలకోసం వచ్చిన వారికి సరైల వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి స్పందిస్తూ.. బీసీ స్మశాన వాటిక అభివృద్ధికి చొరవ చూపుతానని అన్నారు. మున్సిపల్ నుండి స్మశాన వాటిక అభివృద్ధికి నిధుల మంజూరు చేసేలా చూస్తానని తెలిపారు. బీసీ స్మశాన వాటికను వైకుంఠదామంగా మార్చి.. సర్వాంగసుందరంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో చేసిన ప్రమాణానికి కట్టుపడి పని చేయాలి

**రాష్ట్ర ఇంటలిజెన్స్ డీజీపీ బి శివధర్‌రెడ్డి**



బహుమతులు అందజేస్తున్న రాష్ట్ర ఇంటలిజెన్స్ డీజీపీ బి శివధర్‌రెడ్డి

**మేడ్చల్, నవంబర్ 21. ప్రభాతవార్త :** జాయతీ జెండా సాక్షిగా చేసిన ప్రమాణాన్ని ఉద్యోగులు విధి నిర్వహణలో తుది వరకు గుర్తుపెట్టుకోవాలని రాష్ట్ర ఇంటలిజెన్స్ డీజీపీ బి శివధర్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ మండల పరిధిలోని కండ్లకోయలో గల మేడ్చల్ పోలీస్ కళాశాల(పిటిసి)లో 9 నెలల శిక్షణ పూర్తి చేసుకున్న 526 మంది పోలీస్ సివిల్ కానిస్టేబుళ్ల గురువారం పాసింగ్ అవుట్ పరేడ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన డీజీపీ ఈ సందర్భంగా మాట్లాడుతూ శారీరక సామర్థ్యం, మానసిక పట్టుదల నైపుణ్యంతో 9 నెలలుగా కఠినమైన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకోవడం గొప్ప విషయమని అన్నారు. 9 నెలలకు పూర్వం శిలలుగా ఉన్న మీరు నేడు శిల్పాలుగా మారి సమాజ సేవ కోసం అడుగు పెడుతుండటం గర్వకారణమన్నారు. పోలీస్ ఉద్యోగులు జాయతీ జెండా సాక్షిగా ప్రమాణ స్వీకారం చేసి భారత రాజ్యాంగానికి సేవ చేయడానికి వెలుతున్నారని చెప్పారు. నేడు చేసిన ప్రమాణం విధి నిర్వహణలో తుది వరకు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమ అనంతరం ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పిటిసి వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్ బాబు, మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు, మేడ్చల్ సీఐ సత్యనారాయణ, మేడ్చల్ ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్, సిబ్బంది, శిక్షణ పొందిన అభ్యర్థులు పాల్గొన్నారు.

## ర్యాంగింగ్‌కు దూరంగా ఉండాలి

**మేడ్చల్, నవంబర్ 21. ప్రభాతవార్త :** ర్యాగింగ్ విషసంస్కృతికి విద్యార్థులు దూరంగా ఉండాలని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. యాంటీ ర్యాగింగ్‌పై గురువారం మేడ్చల్ మండలంలోని మెడిసిటి మెడికల్ కళాశాలలో మేడ్చల్ పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎసిపి ఈ సందర్భంగా మాట్లాడుతూ ర్యాగింగ్‌తో విద్యార్థుల జీవితాలు ఆగమ్యగోచరంగా మారుతాయని, సీనియర్లు జూనియర్లను ర్యాగింగ్ చేయడంతో చదువును మధ్యలోనే ఆపేయాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. ఎవరు కూడ ర్యాగింగ్‌కు పాల్పడకుండా అందరూ కలిసి మెలిసి ఉండి చదువుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ వారికే పదవులు దక్కుతాయి

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబ**

**కేశంపేట నవంబర్ 21 ప్రభాతవార్త** కష్టపడ్డ వారికే పదవులు దక్కుతాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య అన్నారు. గురువారం కేశంపేట మండల కేంద్రంలోని శారద గార్డెన్లో బిజెపి కేశంపేట మండల అధ్యక్షుడు రొల్లు రఘురాం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేశంపేట మండల ఇంచార్జి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా అందె బాబయ్య మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ లో మెజారిటీ సభ్యత్వాలు చేసినప్పుడే స్థానిక సంస్థల్లో ఎక్కువ స్థానాల్లో వార్డు మెంబర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు గెలిచే అవకాశం ఉంటుందని అన్నారు. పార్టీ నిర్దేశించిన విధంగా సభ్యత్వ నమోదు జరగాలన్నారు. అందులో భాగంగానే ప్రతి పోలింగ్ బూత్ లలో ఇద్దరు క్రియాశీల సభ్యులు కావాలని అన్నారు.నాయకులు, కార్యకర్తల సభ్యత్వ నమోదు వివరాలతోటే పార్టీ పదవులు గాని, స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇచ్చే విషయాన్ని కార్యకర్తలు గ్రహించాలని కోరారు. అత్యధికంగా సభ్యత్వాలు చేసిన వారికి విష్ణువర్ధన్ రెడ్డి శాలువాతో సత్కరించి వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మోటే శ్రీనివాస్, కరెడ్ల నరేందర్ రెడ్డి, కుమ్మరి మహేష్, ఐలయ్య, పాలాది శ్రీనివాస్, విఠల్ గౌడ్, నర్సింహ, కల్వకోలు తిరుపతి, కుమార్ గుప్త, గోపాల్ రెడ్డి, మల్లేష్, నర్సింగ్, అశోక్ రెడ్డి, వెంకటేశ్వర్ జి తదితరులు పాల్గొన్నారు.

### చిల్కూర్ గురుకులాల్లో మండల స్థాయి చకుముకి సైన్స్ టెస్ట్ పోటి

**మొయినాబాద్, నవంబర్,21 : ప్రభాతవార్త :** చిల్కూర్ గురుకులు పాఠశాలలో జనవిజ్ఞాన వేదికగా మండల స్థాయి చకుముకి సైన్స్‌టెస్ట్ ను నిర్వహించారు, విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మక శక్తిని వెలికితీయ డానికి ప్రతి ఏటా నిర్వహిస్తారు, ఈ సంవత్సరంలో కూడ చిల్కూర్ రెవెన్యూలో ఉన్న గురుకుల బాలుర పాఠశాలలో జనవిజ్ఞానవేదికగా నిర్వహించారు ఈ టెస్ట్‌లో మండలంలోని ప్రభుత్వ, పాఠశాలల నుండి చిల్కూర్ గురుకులం, విద్యార్థులు, అజీజ్‌నగర్ జిల్లాపరిషత్ విద్యార్థులు, హియాత్‌నగర్ ఎన్‌టీఆర్ మాడల్ స్కూల్ నుండి జిల్లా పోటీలకు ఎంపిక యినట్లు చిల్కూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శౌరిరాజ్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మక శక్తిని వెలికితీయడానికి ఈ పోటీలు నిర్వహిస్తామని, అందరు చక్కటి ప్రధర్శనను చూపించారని, ఇందులో సెలక్ట్ అయినటువంటి పాఠశాల విద్యార్థులు, నవంబర్ 28న జిల్లా స్థాయిలో పోటీలు ఉంటాయని తెలిపారు, ఇక్కడ మంచి ప్రతిభను కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయిలో కూడ మంచి ప్రతిభను కనబరుచాలన్నారు, అనంతరం మండల స్థాయిలో సెలక్ట్ అయిన విద్యార్థులకు సర్టిఫికెట్‌లను అందజేశారు, ఈ కార్యాక్రమంలో జనవిజ్ఞానవేధిక నాయకులు, డి.సత్యం, పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర పాఠశాలల నుండి వచ్చిన ఉపద్యాయులు పాల్గొన్నారు,

## ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో హర్షం

**సీపీఎం చేవెళ్ల డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్**

**షాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త :** షాబాద్ మండలం సర్దార్‌నగర్ మార్కెట్ యార్డులలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంపై సీపీఎం చేవెళ్ల డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ....రైతుల ఇబ్బందులు తొలగించేందుకు సర్దార్‌నగర్ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. తాము ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన రైతు సమస్యల్లో భాగంగా గురువారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సర్దార్‌నగర్ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం ఆనందించదగ్గ విషయమన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలుతో పాటు, పత్తి, మొక్కజొన్న, కందులు తదితర వాటిని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. షాబాద్ మండల పరిధిలో వరితో పాటు పత్తి, మొక్కజొన్న ఎక్కువగా రైతులు పండిస్తారని తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా మిగిత ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతు సమస్యలను తీర్చడంతో పాటు దళారుల చేతిలో మోసపోకుండా చూడాలని కోరారు.

## రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి



**షాబాద్, నవంబర్ 21, ప్రభాతవార్త :** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని సర్దార్‌నగర్ మార్కెట్ యార్డులో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి తదితరులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....రైతుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దళారుల చేతిలో మోసపోకుండా ఉండేందుకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర ఇస్తున్నట్లు తెలిపారు. వారికి క్వింటాల్‌కు రూ.2320 చెల్లిస్తూ, అదనంగా సన్న రకం వడ్లకు బోనస్‌గా రూ.500 చెల్లిస్తున్నామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లాభపడాలన్నారు. త్వరలోనే పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈకార్యక్రమంలో నియంత్రణ మండలి సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మెన్లు వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మెన్ పెంటయ్యగౌడ్, పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, డీసీఎంఎస్ మేనేజర్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ రాంరెడ్డి, నాయకులు ఆంజనేయులుగౌడ్, వెంకట్‌రెడ్డి, చెన్నయ్య, మల్లేష్, రవీందర్‌నాయక్, అశ్విని, ప్రతాప్‌రెడ్డి, పడాల రాములు, అన్వర్, ఖాజామియా, సుభాష్‌రెడ్డి, నర్సింలు, జంగయ్య, మల్లేష్, అధికారులు, సురేష్‌బాబు, సుజాత, లిఖిత, మనోహర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి**

**కేశంపేట నవంబర్ 21 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా వారం రోజులపాటు గ్రామాలలోని అన్ని ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎక్కడ కూడా చెత్త మురుగునీరు నిలవకుండా ఉండేలా చూడాలని గ్రామాల్లోని పురవీధుల గుండా శానిటైజర్ నిర్వహించాలని ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం కేశంపేట మండల పరిధిలోని పాటి గడ్డ గ్రామంలోని కేజీబీవి పాఠశాల, కేశంపేట లోని ప్రైమరీ హెల్త్ సెంటర్, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న శానిటైజేషన్ పనులను సిబ్బందితో కలిసి పరిశీలించారు, ప్రతి గ్రామంలోని పాఠశాలలను గ్రామపంచాయతీ భవనాలలో తమ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హిందూ జన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు లలిత్‌కుమార్

# వక్ఫ్ బోర్డు కోరల్లోకి అనంతగిరి..

**-పవిత్రమైన అనంతగిరి క్షేత్రంలో ఇల్లీగల్‌గా మదర్సా..**

**-మూసీ ప్రక్షాళన హైదరాబాద్‌లో కాదు**

**ముందుగా మూసి పుట్టిన ఆలయ పుష్కరిణిని బాగు చేయాలి**

**హిందూ జన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు లలిత్ కుమార్..**

**వికారాబాద్,నవంబర్ 21, ప్రభాతవార్త:** హిందువులు నిర్లిప్తంగా ఉన్నా ప్రభుత్వం హిందువులకు సహకరించక పోయినా తమిళనాడు తిరుచ్చందూర్, శబరిమలై, ముంబై సిద్ది వినాయక టెంపుల్ మాదిరిగానే అనంతగిరి పద్మనాభుని ఆలయం కూడా వక్ఫ్ లాక్కునే ప్రమాదం ఉందని హిందూ జనశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు లలిత్‌కుమార్ హెచ్చరించారు. గురువారం అనంతగిరి వచ్చిన ఆయన అనంత పద్మనాభ స్వామి కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా అనంతగిరి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అఖండ భజన కళా వేదిక, అఖండ భజనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే అధికారికంగా వక్ఫ్ బోర్డుకు దేశ వ్యాప్తంగా 9 లక్షల ఎకరాల భూమి ఉందని, అయినా ఆశ చావకుండా ఇంకా ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులను వక్ఫ్ బోర్డు పెరిట కబ్జాలు చేస్తూనే ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పవిత్రమైన అనంతగిరి క్షేత్రంలో ఇల్లీగల్‌గా మదర్సా నడుపుతుంటే అధికారులు, పాలకులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. జాతర ఉత్సవాల్లో అనంతగిరి పరిరక్షణ సమితి చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలకు సహకరించాల్సిన ఆలయ అధికారులు అడ్డుకోవడం బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ నదిగా పిలవబడే ముచుకుందా నది హైదరాబాద్ లో ప్రక్షాళన చెయడం కాదు.. ముందుగా మూసి పుట్టిన ఆలయ పుష్కరిణి ని బాగు చేయాలని డిమాండ్ చేశారు. ఆలయ అధికారులు వెంటనే పుష్కరిణిని బాగు చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. హిందువులు మొద్దు నిద్ర వీడి ఆలయాన్ని రక్షించుకోవడానికి ముందుకు రావాలన్నారు. అనంతగి కొండలు మొత్తం అనంత పద్మనాభ స్వామివే అయినప్పుడు..అనంత పద్మనాభ స్వామికి గుంట భూమి లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆలయ సమస్యలు పరిష్కరించడం మానేసిన అధికారులు ముస్లింలకు షాపులు కెటాయిస్తూ వారి సంక్షేమం గురించి ఆలోచించడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హిందూజన శక్తి రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ యాదవ్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## నాగారం సెరినిటీ పాఠశాలలో నృత్య ప్రదర్శన

**కీసర,నవంబరు21,ప్రభాతవార్త:** భారతదేశంలోని అత్యంత ప్రసిద్ది చెందిన పురాతనమైన అయోధ్యలోని బాలరాముని ప్రాంగణంలో నాగారం సెరినిటీ పాఠశాల విద్యార్థులైన చిరంజీవులు సాయి అనుభవి (10వ),సాయి వైభవి (8వ),జాహ్నవి (9వ) నృత్య ప్రదర్శన చేయడం వారు చేసుకున్న పూర్వ జన్మ సుకృతమని సెరినిటీ పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి అన్నారు.భారత ఆర్ట్స్ అకాడమీ నేతృత్వంలో అయోధ్యలోని రామాలయంలో రామ్‌లల్లా సంగీత నృత్య అర్చన కార్యక్రమంలో పాల్గొని అత్యద్భుత నృత్య ప్రదర్శనకు గాను బహుమతులను గెలుపొందటం ఎంతో గర్వ కారణం అన్ని అన్నారు.అత్యుత్తమ ప్రదర్శనలు చేసిన చిన్నారులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత తదితరులు పాల్గొన్నారు.

## జెవివి చేస్తున్న కృషి అభినందనీయం

**కీసర,నవంబరు21,ప్రభాతవార్త:** విద్యార్థులల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకే జెవివి చేస్తున్న కృషి అభినందనీయమని నాగారం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు అన్నారు.గురువారం జనవిజ్ఞాన కమిటీ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాలు 2024లో భాగంగా మండల స్థాయి పరీక్ష నాగారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక విద్యార్థులలో సృజనాత్మక శక్తిని పెంచే విదంగా ఇలాంటి పోటీ పరీక్షలను నిర్వహించడం అభజనందనీయమని అన్నారు.జెవివి రాష్ట్ర నాయకులు ఆనంద్ కుమార్ మాట్లాడుతూ పరీక్షలలో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి వచ్చిన విద్యార్థులందరిని అభినందిస్తూ విజేతలందరికి ప్రశంస పత్రాలను తన చేతుల మీదుగా అందజేశారు.పిల్లలు చదువుతో పాటు పెద్దల పట్ల గౌరవంతో ఉండి చెడు వ్యసనాలకు గురి కాకుండా భవిష్యత్తులో ఉన్నత విద్యను ఆకాక్షించారు.జిల్లా స్థాయిలో ఎంపికైన నాగారం సెరినిటీ పాఠశాల విద్యార్థులు తుషిత (10వ),హారిక (9వ),ప్రణవి (8వ) తరగతి విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు.ఉపాధ్యాయులు పిల్లల విజయంలో భాగస్వాములేనని మండల స్థాయిలో రాణించి,జిల్లా స్థాయిలో పరీక్షలకు అర్హత సాధించిన పాఠశాల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ నెల 28న జరిగే జిల్లా స్థాయి చెకుముకిలో పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎన్నిక కావాలని ఆకాంక్షిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నోములు జంగిరెడ్డి,పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం

**కీసర,నవంబరు21,ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మున్సిపాలిటీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులోని రాజ్‌సుఖ్‌కాలనీలలో రూపాయలు 20 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గడిచిన నాలుగున్నరేళ్లలో నాగారం మున్సిపాలిటీని ఆదర్శంగా నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని చెప్పారు.పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్‌తోనే విశ్వంలో అద్భుతాలు




గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ పాండు

**ఆమనగల్లు, నవంబర్21, ప్రభాతవార్త:** విశ్వంలో జరిగే అద్భుతాలు, రహస్యాలను వెలికితీయడంలో సైన్స్ ఎంతగానో దోహదపడుతుందని మండల విద్యాధికారి పాండు అన్నారు. మూడనమ్మకాలకు స్వస్తి పలికి సైన్స్‌తో విషయ పరిజ్ఞానం పొందితే ఎన్నో అద్భుతాలను మనం తెలుసుకోవచ్చని ఆయన వివరించారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి సైన్సు (చెకుముకి) పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి ఎంఈఓ పాండు ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. పాఠశాల స్థాయిలో జరిగిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మండల స్థాయిలో నిర్వహించారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. నవంబర్ 28 జిల్లా స్థాయి పోటీలు జరుగనున్నాయి. కాగా పట్టణానికి చెందిన అరబిందో హైస్కూల్ (ఇంగ్లీష్ మీడియం)కు చెందిన విద్యార్థులు సాదియా, చరణ్, వంశీ, శివ, అలాగే తెలుగు మీడియంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన రోజా, సాదియా, ఆఫ్రాలు మండల స్థాయి పోటీలో ప్రతిభ చాటి గెలుపొందారు. మండల స్థాయి పోటీల ముగింపు కార్యక్రమంలో ఎంఈఓ పాండు పాల్గొని బహుమతులు, సర్టిఫికేట్లు, మెమెంటోలు అందజేశారు.అలాగే చెకుముకి పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ పార్టిసిపేషన్ క్రింద సర్టిఫికేట్లు, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామస్వామి,కసిరెడ్డి అశోక్‌రెడ్డి, కృష్ణయ్య, దూసకంటి శ్రీధర్, బాలనాగయ్య, సాల్మాన్ రాజ్, తదితరులు ఉన్నారు.